TIGHT BINDING BOOK

# brown book

UNIVERSAL LIBRARY
OU_204843
UNIVERSAL LIBRARY

-28-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Accession No.

ould be returned on or before the date last marked below

ɔP— 23 —4-4-69—5,000.

[illegible]NIA UNIVERSITY LIBRARY

# సావిత్రి

రచన

శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావు బి. ఏ.

ప్రకాశకులు:

యస్. అప్పలస్వామి అండ్ సన్సు

పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు.

రాజమండ్రి.

1950.

వెల రు 1-0-0

# ఇందువచ్చు పాత్రలు

| పురుషులు | స్త్రీలు |
| --- | --- |
| సత్యవంతుఁడు | సావిత్రి |
| యముఁడు | సావిత్రీదేవి |
| నారదుఁడు | మాళవి |
| ద్యుమత్సేనుఁడు | మల్లిక |
| అశ్వపతి | శైబి |
| శారద్వతుఁడు | శ్యామల |
| వీరవ్రతుఁడు | వాసంతిక |
| మతిమంతుఁడు | |
| రామశాస్త్రి | |
| విష్ణుశర్మ | |
| పురోహితుఁడు | |
| యమభటులు | |
| వసంతుఁడు | |
| మునులు | |

శ్రీరస్తు

# సావిత్రి

## నాంది

చం. తగదటు బీదవాని జడదారిని భర్తగ కోరుటంచు ము
ద్దుగఁ దనవారు తెల్పినను దుర్లభభవ్యమనోజ రాజమా
ళిగ గ్రహించి రాగము ఫలించగ వానికె గాను దీక్షఁబూ
ని గురుతఁగాంచు హైమవతి నిర్మలరీతిని బ్రోచు నార్యులన్ !

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి, నమస్కరించుచు)

సూత్ర :—నాటకదర్శనకుతూహలాయత్త చిత్తులగు రసహృదయులకు వందనములు. మారిషా ! మారిషా !

మారి :—(ప్రవేశించి) ఆర్యా ! ఏమియాజ్ఞ !

సూత్ర :—ఇంక నాయాజ్ఞ యేమనుచుంటివేమి ?

మారి :—బుద్ధి ! బుద్ధి ! మీ రానతిచ్చినట్లు సతీసావిత్రి నాటకమునకు పాత్రధారులను సిద్ధపరచుచుంటిమి.

సూత్ర :—మేలుమేలు. అట్లయిన నెవరిచే వ్రాయఁబడిన నాటకమును ప్రదర్శింపఁ దలంచిరి ?

మారి :—నన్ను పరీక్షించుచుంటిరా ? మీ యానతి నతిక్రమించు పాటివారమా ? ప్రజామోదకరంబుగ నధునాతనముగ వర్తమానకాలంబున ననేకరచనలను సాగించుచున్న శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావుచే రచింపఁబడిన సతీసావిత్రి నాటకమునే ప్రదర్శింప నాజ్ఞాపించిరికదా ? నేడు దానినే ప్రేక్షక జనానందకరంబుగ ప్రదర్శింపుదుము.

సూత్ర :— మంచిది. లోనికి వెళ్లి యనతికాలంబున ప్రదర్శనము నారంభింపుము

మారి :— చిత్తము. (నిష్క్రమించును).

సూత్ర :— (ప్రక్కకు పరికించి) అహా! పాత్రలన్నియు చక్కగ నాయత్తమైనవి. అల్లదే సావిత్రీదేవి!

తే. గీ. సత్యవంతుండు ధన్యుండు సరళమూర్తి
సక్రమవ్రతుఁడైన కాలుని సరయుగతిని
వరవసంత నిబిడమైన వనమునందు
చెలులతో సావిత్రి వసించి వెలయుచుండె!

రమణీయార్థ ప్రతిపాదక శబ్దయుక్తమగు కావ్యమును బోలి హృదయంగమమగు నిందిందిరసుందర ఝుంకారంబులతోను, మధురాతిమధుర వనప్రియా కుహూ కుహూధ్వానంబులతోను, వివిధకుసుమపరాగసంజనిత సురభిళానిల చంచలవీచికాధ్వనులతోడను మిగుల నింపైయొప్పు నీ వనమున కాభరణప్రాయముగ నలరారుచుండిన సావిత్రిదేవి సఖీపరివృతయై యున్నది.

తే. గీ. పరమ పతివ్రతా తిలకమై పొగఁబోవు
నియమ పునీత చరితంబు నెనరుతోడ
పాడుచున్నవి తీయగా వనభృంగములు
లతలు తలలూపి వినుచుండ లలితగతిని!

ఆమెయు నిందే వచ్చుచున్నది. ఇఁకనేను లోనికిఁ బోయెదను గాక! (నిష్క్రమించును.)

ఇది ప్రస్తావన.

# సావిత్రి

## ప్రథమాంకము

[సావిత్రి, శ్యామల, వాసంతిక ప్రవేశింతురు]

సావి:—ఈసుందరోద్యాన వనమందలి తరులతాగుల్మాదుల కానందము నొసగూర్పనెంచి కాబోలు నీ తుమ్మెదలు నాట్యభంగిమలు నెరపుట, కోకిలలు తీయగాపాడుట సంభవించుచున్నవి. ఈవనరమణీయత మెంతయద్భుతముగనున్నది !

సీ. ఆకాశమంటిన శాఖాంచలంబుల
వ్రేడి నేలనుదాకు నూడలవియె
గగనభాగంబంతఁ గప్పివైచిన వృక్ష
నిచయంబుచేఁ గల్గు నీడలవియె
వివిధకుసుమముల విరిసి ధరణిపైన
రాలిన పుష్పాళి జాడలవియె
హరిణాశ్వగంధర్వ సురుచిర ప్రకరంబు
లాడుచుండిన గడ్డి బీడులవియె

తే. నీడలందున పూవుల జాడలందు
కిలకిలారావంబుల సేయు కీరచయము
విమలనాట్యముల నెరపు నెమలిగములు
దృశ్యనీయంబులై యొప్పె దివ్యగతిని !

పట్టణంబులందు మనమందెడి సౌఖ్యముసకన్న వనజీవనమందలి సుఖంబుమిన్నకదా !

శ్యామ :—వనజీవనమందు స్వాభావికప్రకృతి సౌందర్యమనుభావ్యమై యుండుటను జేసి మహదానందముగనుండును. అందుచేతనే పరమ తపోనిష్ఠనందు మునిసత్తములిట్టి ప్రదేశములందు వసింతురు.

వాసం :—శ్యామలా ! మునులనిన జ్ఞప్తికివచ్చినది. మనరాకుమారికి మునిజనులనినను వనజీవనమనినను మిగులనాప్యాయము సుమా!

సావి :—సఖి! వాసంతీ ! దైవసాన్నిధ్యమునుగోరు ఋషీశ్వరులును పరమాత్మ సృష్టివైచిత్ర్యమును జాటు ప్రకృతి మాతయు నేమానవులకు సంప్రీతనొసంగకుందురు ?

వాసం :—రాకుమారీ! అట్లనవలదు. అట్టిబుద్ధి సామాన్యుల కలవడు టరుదు. వజ్రమును భేదించుటకు వజ్రమే కావలయుననినట్లు సత్పురుషులను సాధుజనులను గ్రహించుటకు సాధుజనులే సమర్థులు. నీవలెనిట్లు గురుపాదసేవనమును, సజ్జన సాంగత్యమును గోరుబుద్ధి సాధ్వీలలామలకే యబ్బును.

శ్యామ :—సఖీ ! నీవనినది నిజంబు. ఈయమ స్వభావము ప్రతికరణ శుద్ధిగ నట్లుయున్నది. ఈమె రచించినచిత్రములందు నట్టి యుదాత్త స్వభావమే పొడసూపుచున్నది ఈరెండు చిత్రములను చూడుము.

వాసం :—(ఒకచిత్రమునుజూచి) ఆహా ! పర్వతములమధ్య తపస్సు చేయుచుండిన పడుచు—(అద్రో కింశో)

సావి :—పార్వతి ఆమె పరమశివుని భర్తగానందుటకట్లు తపమాచరించుచుండెను.

శ్యామ :—భర్తకొఱకామె యెందుకు తపమాచరింపవలయును ? తగిన వరుని వెదకుటకు తండ్రియగు పర్వతరాజుండెనుగదా!

సావి:—ఆమె పర్వతరాజపుత్రి. రాచకన్నెల కుచితమగు స్వయం
వరమునందె యామెకు మక్కువయుండెను. దానంజేసి దేవ
మాన్యుండు, మహోత్తముండునగు శంకరుని వరించి, యేత
దీప్సితార్థ మట్లామె తపమొనర్చుచుండెను.

శ్యామ:—ఓహో! అట్టి యత్యుగ్ర తపఃఫలంబుగ చంద్రార్ధకళా
ధరుని భర్తగా నందగల్గిన పార్వతి ధన్యురాలుగదా!

సావి:—అంతియె కాదు.

గీ. పతిని సంపూర్ణ శుభగుణపతిని బాసి
శూన్యమని యెంచి సంసార సుఖము ద్రోసి
జోగియైన స్మరహరుని భోగిఁజేసి
యర్ధనారీశు నొనరించె నద్రితనయ!

శ్యామ:— లోకజననికి సాధ్యముకాని పనియున్నదా!

సావి:—నెచ్చెలి! ఆమె లోకజనని యగుటకన్న ముందుగ పతి
వ్రతయె యలరెను. అక్కారణమునసే యామె దివ్యలోక
మాన్యత నందెను. అట్టిదే వేరొక్క నిదర్శనమున్నది. దానినీ
రెండవచిత్తరువునందు కాంచఁగలవు వయస్యా! వాసంతి!
ఆ రెండవపటమును చూపుము.

వాసం:—ఇదిగో! శ్యామలా! చూడుము! (రెండవబొమ్మను
జూపును)

శ్యామ:—(చూచి) అమ్మా! రాకుమారీ! జీవము లుట్టిపడునట్టుగ
చిత్రించు శక్తి నెంతలో సంపాదించితివమ్మా!—ఇందు మూడు
తలలతోనున్న ముద్దుబిడ్డ డెవ్వఁడు? అతని ప్రక్కనేయున్న
బాలతపస్విని—పూజ్యురాలగు ననసూయాదేవి యగునా?

సావి:— అవును. ఆమె ప్రక్కనున్న బాలుఁడు దత్తాత్రేయుండు.
ఆమె తన పాతివ్రత్యమహిమను పరీక్షింప నరుగుదెంచిన

త్రిమూర్తులను సంధించి పురశిశుండగు నొక్క బాలునిగా నొనర్చెను. అతండె దత్తాత్రేయ నామమునంబరగును.

శ్యామ:— ఆహా! పుణ్యవతులగు పతివ్రతామతల్లుల చరిత్రము లద్భుతంబులు గదా! ఒకసాధ్వి తన నిరూపమాన పతిభక్తిచే మగని యుద్ధశరీరము నందెను. వేరొక్క లలనామణి యత్యద్భుత పాతివ్రత్యమహిమంబున త్రిజగన్నుతులగు త్రిమూర్తులను బాలకులుగా నొనర్చెను. పతివ్రతలు తలంచుకొనినచో చేయంజాలని కార్యముండునా?

వాసం:— మన రాకుమారికి పతివ్రతలనినను, వారి చరితంబులనిన నత్యంత కౌతూహలంబు. దానం జేసి యీ యమయు భవిష్యత్కాలంబున ననసూయాదేవివలె నొక మహాత్కార్యము సేయంజాలునని యనిపించుచున్నది. శ్యామలా! నీకుంగూడ నట్లు తోచుటలేదా?

శ్యామ:— నీవన్నది నిజమే. మన నెచ్చెలియందంతటి విశిష్టతనందుట కన్న మనకుం గావలసిన దేదియుండును!

సావి:— (చిరునవ్వులతో) చెలులారా! వేళ యతిక్రమింపకమున్నె మనమీ ప్రాంతమందున్న మునిజనులను సందర్శింతము. తొందరగా నడువుడు.

వాసం:— ఇదిగో మీ ప్రక్కనున్న వటవృక్షచ్ఛాయయందున్నది.

సావి:— రధమునలను. గురుజనులను సేవించుటకేగు తరిపాదచారులమై పోవలయును. చెలీ! శ్యామలా! పూజాద్రవ్యములతోం బోవుదము.

శ్యామ:— అట్లే చేయుదము. (ముగ్గురు నిష్క్రమింతురు.)

సావి:— నెచ్చెలీ! నీ వట్లనకుము. కోపమువచ్చెనదా? చెప్పెదను వినుము. నాకు కలలో నొక సుందరమగు తపోవనము కనం

(కొలది సేపటికి సత్యవంతుడు ప్రవేశించును)

సత్య :—ఆహా !

ఉ. కాలమ ! నీమహామహిమఁగాంచఁగ నెంతగఁ ద్రోచు-బ్రహ్మయే
చాలఁడు నీక్రమంబరయ ! సాగెడు నీరథచక్రమందు వృ
త్తాలను క్రిందుమీఁదగుచు దబ్బఱపోడుతఁ జేయు నాకు ల
క్ష్మేలకొ మానవాళికి ఘటింతువు కష్టసుఖంబు లివ్విధిన్ ?

బండ్లోడలు నోడలు బండ్లునగుట యంతయు నీవిలాసమే కదా !
లేకున్న మాకిట్టి యిడుములు ప్రాప్తింపవు.

సీ. ఉద్యానవనమందు హృద్యంబుగఁ దిరుగు
నొడయున కర్హమే యడవిఁ బ్రతుకు ?
వందిమాగధుల కైవారములు వినెడి
చెవులకు సోకునే చెడుగు టులివు ?
పరవీరవాహినీ భయదమై యొప్పెడు
కరమున కొప్పునే పరశువిట్లు
వీరశిర్సంబుల విదళించువానికి
చీకు చెట్లనుకూల్చు చేష్టతగునె ?

తే. గీ. పాడిపంటలు వృద్ధియై పరగునట్లు
రాజ్యపాలనంబును సేయు రాచబిడ్డ
కగునె నష్టపడిన కాపురంబు ? కనగ
కాలమహిమంబు దాటెడి ఘనులు కలరె ?

కాని సర్వమును కాలముపైనవైచి పురుషుండూరకొనరాదని పెద్ద
లందురు. కావున నేనును నాశక్తికొలదిగ ప్రయత్నింపవలసియున్నది.
కృపామయుఁడగు సద్గురుదేవుని కటాక్షమువలన సకల శస్త్రాస్త్ర
విద్యాపారంగతుండనై, రణకళాకోవిదుఁడనై, రాజనీతి ధురంధరుడనై

విరాజిల్లుచుండియు వనదవోలి వృద్ధులగు జననీ జనకులతో కారడవుల తారాడుచు నుగ్రసేన కిరాతుని రూపుమాపకుండుట సిగ్గుచేటు కాదా ? ఓరీ ! నీచరాజకిరాతకా ! ఉగ్రసేనహంతకా ! ఈచిత్రసేనుఁడు సజీవుడై యుండునంతకాలము నీకు సాళ్వరాజ్యసింహాసన మంకితమై యుండునని స్వప్నావస్థయందైన భ్రమింపకుము. అయ్యో ! నిరపరాధులగు ప్రజలు పూర్వరాజాభిమానమును జూపుటఁ జేసి నీక్రూరనిరంకుశ పరిపాలనమందెంతెంత కష్టములకు లోనగుచుండిరోకదా ! కానిమ్ము నీకు పోగాలము దాపురించి యిట్టిపనులను జేయుచుంటివి. నే నిదే నిన్ను హతమార్చుటకు నా జననీ జనకుల యనుజ్ఞ వడసెదనుగాక ! ఉగ్రసేనా ! శక్తియుండినచో నిలుము.

కం. తూలించెద నిబలముల
దేలించెద నాలమందు కీలాలములన్
జాలించెద నీక్రూరతఁ
బాలించెద వారి సత్త్వ వర్ధితధాత్రిన్ !

(స్మృతి నభినయించి) ఏమి ! క్షత్రియరక్తముపొంగి యుద్రిక్తునిగా నొనర్ప రణకేళీ కౌతుకమున నేదో యనుచుంటిని అంధులై వార్ధక్యముననున్న పూజ్యపాదులగు మాతాపితరులను విస్మరించి స్వార్థాభిలాషముతో నిట్లనుటతగదు. తల్లిదండ్రులను సేవించుటకన్న వేరొండు ధర్మమున్నదా ? కావున కాలదేవతలకు నాపై దయవచ్చునంతవఱకు వేచియుందునుగాక ! నేర్పరియగు కాలమునకన్న గొప్ప తీర్పరి లేదుకదా !

(నేపథ్యమున "మిత్రమా ! సత్యవంతా !")

సత్య :—ఓహో ! మిత్రులగు మునికుమారులు వచ్చుచున్నారు.

(వసంతుఁడు, శారద్వతుఁడు, వీరవ్రతుఁడు ప్రవేశింతురు)

శార :—నీకొఱకు వెదకుచుంటిమి ఇందే యుంటివా ?

సత్య :— నాకొరకు వెదకు టెందులకు ?

వీర :— రేపానదీ తీరమున మునులొక యాగమొనర్చుచుండిరి. దానిం జూచుటకొక మహారాజు సామంతామాత్యబృంద సహితముగ విచ్చేసెనట. అతని వైభవమును చూచుటకు బోవుదము.

వసం :— మిత్రమా ! వీరవ్రతా ! ఎంత తెలివితక్కువగా మాట్లాడి తివి ! సత్యవంతుని మునియాగమును జూచుటకు రమ్మనిన వచ్చునుగాని రాజవైభవమును సందర్శించుటకు రమ్మనిన వచ్చునా ! అతనికి రథ గజ తురంగాదులు వింతగొలుపవు. కాలవశమున నాతడిక్కడనుండిన సిరివైభవము లాతనిజెంతగ నవికావు.

సత్య :— మిత్రులారా ! మీరేగి యాగవైభవమును గనిరండు. అంత దనుక నేనిందే యుందును.

వసం :— మేము వెళ్ళివత్తుము. (ముగ్గురు నిష్క్రమింతురు)

(నేపథ్యమున)

(భర్తృ దారికా ! ఇటురమ్ము)

సత్య :— (అప్రక్కకుజూచి) ఏమీ యీమె రాజకుమార్తెయా ! ఓహో ! ఎంత సౌందర్యవతి !

సీ. అరదంబు డిగ్గుచు నడుగు గ్రిందిడునంత
నవురూపమునుదావు హంసగమన
పైదోడుగా చెలిగ్రకొను సమయాన
చివురుగేలును జాటు చిగురుబోడి
అడుగు తడబడగా నడచు నడకలోన
సుందరం బొలికించు మందగమన

తూపులై నాటగా చూపుమల్లెలు జిమ్మి
కళల తళుకు లీను నళిననేత్రి

గీ. ఒంపు కనుబొమ్మ లందలి సొంపుతోడ
జిలుగు పయ్యెద కొంగులో కులుకుతోడ
లలిత లావణ్య రాశియై యలరుచుండి
యౌవని శృంగార దేవియా యువతియామె

ఆమెయు జెలికత్తెలతో నిందే వచ్చుచున్నది. నేనీ వృక్షముమాటున దాగి వీరిమార్గమున కవరోధము గల్గింపకుందునుగాక !

(సావిత్రీ వాసంతికలు ప్రవేశింతురు)

సావి :—వాసంతికా ! పూవులెంత మనోహరముగా నున్నవి. మన సఖులింకను మునిపత్నులను బూజింపఁ బూజాద్రవ్యములఁగొని రాకుండిరి. అందుచే నంతవరకు నిచ్చటపూవులుఁ గోయుచు నుందుమా !

వాసం :—అట్లే చేయుదము—సఖీ ! మఱచితిని నీవింతకుమున్న నీకేదో కల నిన్నరాత్రివేళ వచ్చినట్లు చెప్పితివి. దాని విశేషములను వచింపక దాచుచుంటివేల ?

సావి :—(సిగ్గుతో) ప్రాణసఖీ ! నీకుఁ జెప్పకుండ దాచు విశేషము లుండునా ? కాని చెప్పుటకు సిగ్గుగా నున్నది.

సత్య :— (స్వగతముగ) ఈమె చెప్పుటకు సిగ్గుపడవలసినంత విశేష మున్న కలగాదా ? చెలికత్తె యేదో యనుచున్నది.

వాసం :—రాకుమారీ ! 'ప్రాణసఖీ' యని నన్ను పిలచియు నీవింకను విశేషములను దాచుట నాయందనురాగము—

సావి :—నెచ్చెలీ ! నీవట్లనకుము. కోపమువచ్చినదా ? చెప్పెదను వినుము. నాకు కలలో నొక సుందరమగు తపోవనము కనఁ

బడెను. అది యిప్పుడు మన మున్న దానిని ముమ్మూర్తులఁ బోలియున్నది. అందొక—(సిగ్గు నభినయించుచు) నవయౌవనుండ ండెను.

తే. గీ. సమ్మదంబున రేగుఁ వసంతుతోడ
నాటలాడగ వచ్చిన యలరు విల్తుఁ
డోకొ— యనవొప్పె మిసిమించు చోకపు సిరి
కలను గన్నట్టి పురుషుండు కలికి మిన్న !

అంతటి సౌందర్యవంతుడై యున్న నతఁడు చేతియందొక గుద్దలిని, త్రాటిని ధరించియుండెను.

సత్య :—(తనను పరిశీలించుకొనుచు) ఏమి మనచేతియందు నామె చెప్పిన వస్తువులున్నవే !

వాసం :—అందమైన గులాబీపుష్ప ముళ్లకాడపైనున్నట్లు ఆ పురుషుండు నట్టడవిలో నట్లు ప్రత్యక్షునగుటకు కారణ మేమో ?

సావిత్రి :—ఏదోయొక కారణాంతరమున నాతఁ డంధులగు తల్లిదండ్రులను సేవించుచు నరణ్యవాసమును చేయుచుండెనట.

సత్య :—(స్వగతమున) ఏమి ? ఇది బహుచిత్రముగ నున్నదే !

కం. డెందమ ! కొంచెము తాళుము
సందేహము లన్నిఁ దీరు సమయము రానీ
చందంబంతయుఁ గానన
మందుండను నాదెయగు నె మానిని కలలోన్ ?

అయిన—అయిందుకగును ? నేను దురదృష్టవంతుండను. నాకంతటి భాగ్యమబ్బునా ?

వాసం :—అమ్మా ! మహాపురుషులు కాలవశమున నట్లగుటసాధ్యమే. అంతమాత్రమున వారికెట్టి కొరంతయు నుండదు. అచిరకాలముననే వారు పూర్వపు టౌన్నత్యము నందెదరు.

సత్య :—(స్వగతమున) ఎంతతియ్యని మాటల ననుచుంటివమ్మా!

వాసం :—అమ్మా! పిమ్మట నేమైనది.

సావి :—చెలీ! చెప్పుటకు సిగ్గగుచున్నది.

వాసం :—అంత సిగ్గుకలుగునట్టి విషయ మేమిటమ్మా?

సావి :—నచ్చెలీ! ఏమని చెప్పను?

గీ. అదియొక యపూర్వ సౌఖ్యంబు మదిని దాని!
దలఁచినంతనె యొడ్లయో తెలుపఁదరము
కాని యనుభూతి యొదవుచు గగురుపాటు
కలుగు ఘర్మంబు పొడసూపు కలమదేమొ?

కం. సిగ్గున తలవాల్చిన నను
దిగ్గున తనయొక్కఁ జేర్చి తియ్యగ నాయీ
బుగ్గను ముద్దిడుకొనెఁ దా
నగ్గలమగు మక్కువ నతఁడంబుజనేత్రి!

పిమ్మట నతండా పరిసరము నందేయున్న కుటీరము నొకదానిఁ జూపి యందంధులగు తన తల్లిదండ్రులున్నట్లు చెప్పి, వారికి పరిచర్య లొనర్చుటకు నన్నుం దోడ్కొని వెళ్ళెను. నేనును వారికత్యంత శ్రద్ధాభక్తుల సపర్యలొనర్చు చుండ, నా ప్రియుండు నత్యంతానంద మందెను. అంతలో ప్రభాత మంగళా రావముల మేల్కాంచితిని

సత్య :—(సమ్మోదముతో స్వగతమున) అహా! ఇదియంతయు నన్నుఁ గూర్చి కన్నకలవలెనే యున్నది. కాని యొంటైన నీటిఁవ్రాలును చదువుట స్వప్నగతపురుషుని పెండ్లియాడుట సంభవించునా?

వాసం :—స్వప్నమున రాకుమారుని దర్శనమువలన నెద్దియో శుభ మొదవనున్నది. ఎల్లిన నట్టికాలమున నీవొక మహారాజును పెండ్లాడి రాణివి కానుంటివి.

సావి :— వాసంతా ! ఎవరినో రాకుమారిని పెండ్లాడుటందువేమి ?

వాసం :— లేకున్న కలలో చూచినవానినే పరిణయమాడుదువా యేమి ?

సావి :— ముమ్మాటికిని యాతనినే వివాహమాడుదును.

సత్య :— (హర్షముతో స్వగతముగ) మేలుమేలు ! రాకుమారీ !

వాసం :— చెలీ ! పరిహాసము లాడుచుంటివా ?

సావి :— ఇందు పరిహాసమేమియును లేదు. నేనతనినే వరింతును.

వాసం :— స్వప్నమందున్న వ్యక్తిని వరించు టెక్కడనైన నున్నదా ?

సావి :— ఇట్టి తలంపు 'నాథాతో నభవిష్యతి' యని నీవన్నను నేను నా శుభమతంబున కొండొకరీతిగా నొనర్పంజాలను.

సత్య :— (సహర్షముగ తనలో) సెభాస్ ! భళాకపు పట్టు !

వాసం :— నీ కలలోని పురుషుండెట్లు మనకు లభించును ?

సావి :— నా జనకుని యొడబరిచి యాతని నన్వేషించుటకు విప్రవరులను దేశదేశములకుం బంపెదను.

వాసం :— అట్లయినం గొందము. కాని నిన్నాతడు వివాహమాడునని నిర్ధారణ మెక్కడనున్నది ?

సావి :— అది నిజమే కావచ్చును. కాని యామహాత్ముడు నన్ను వరింపకున్న నాతనికొఱకై యాత్మత్యాగ మొనర్తును.

సత్య :— (ఆనందముతోఁ దనలో) అహా ! ఏమి దృఢప్రతిజ్ఞ !

వాసం :— ప్రియసఖీ ! కలలో వరించినవాని నిలలో పెండ్లియాడఁ దలంచుట కడుంగడు చోద్యముగా నున్నదే !

సావి :— చెలీ ! పాతివ్రత్యమునకు ప్రేమయే ప్రధాన ప్రాతిపదిక. ప్రేమవినా పాతివ్రత్యముండదు. వరించినవ్యక్తిని పెండ్లియా

డుటే పతివ్రతల లక్షణము. అందుచే కలలో వరింపఁబడిన నత
నినే వివాహమాడుదును. స్వప్నావస్థయందొకని వరించి జాగ్ర
దవస్థయం దింకొక్కని వరించుట పతివ్రతాలక్షణమునకే విరు
ద్ధముకదా! కావున నేను నా స్వప్నమందు వరించిన పురు
షుని వివాహమాడుదును. ఇది ముమ్మాటికిని నిజంబు.

సత్య:—(సంతోషముగ తనలో) భళిరే! ఈమె యభిప్రాయము లెంతయు శ్లాఘాపాత్రములు!

వాసం:—అమ్మా! నీదృఢనిశ్చయమును కనుగొనుటకట్లంటిని కోపింపకుము. నీకు నచ్చినవానినే వరించి పెండ్లియాడుము. నీకు స్వప్నమందు కనబడిన పురుషుని భర్తగా జేయుమని సావిత్రీదేవిని ప్రార్థించితిమి. జగజ్జననిని పూలతో నర్చించుటకు మాల నల్లుచుంటిని చూచితివా!

సావి:—అబ్బ! ఎంతటక్కరి పిల్లవు! నాతో నన్నియు జెప్పించితివా!

సత్య:—(తనలో) ఇంక నాలస్యమేల! నేనిపుడే నీ యెట్టయెదుట నిలచెదనుగాక!

ఉ. ఓ సుదతీ! సతీ పతివ్రతోజ్జ్వల దివ్యమనీష ధారిణీ!
కూరిమిమీర నీవరుని కోరిక తీరగ నేలుకొమ్ము! శృం
గారవనంబు మారుఁడె సుఖాళిని గూర్పగ గూర్చెసద్దఁజా
వేగొకచింతయేల? కలవేఱుగ కాదిక సత్యమయ్యెడిన్!

(తెరలో)

ఓయీ మిత్రులారా! బెబ్బులియొకటి బెదరి యడవినంతటిని కల్లోలపరచుచున్నది. అది యాప్రక్కనున్న రాజపరివారమునుజూచి బెదరినదగుటచే నీప్రక్కకే వచ్చుచున్నది. కావున దొరకిన పత్రములే చాలును. పర్ణశాలకు పోవుదము వేగముగ రండు!

వాసం:—(భయముతో) అమ్మో! రాకుమారీ! పెద్దపులి వచ్చుచున్నదట!

సావి:—అయ్యో! చేతను విల్లైనలేదే.

వాసం:—అందుకే యిప్పుడు మనమెచ్చటికైన నేగవలయును.

సావి:—అట్లేచేయుదము (తొందరతో పుష్పమాలను క్రిందికి దిగజారవిడచును) ఇద్దఱును వెడలసిద్ధముగానుందురు.

సత్య:—(తనలో) ఈసమయమందే నేను బయల్పడుట యుక్తము. పరమేశ్వరుడెంతటి కరుణాయత్తచిత్తుండు! ఈ వ్యాఘ్రాగమన నెపంబున నన్ను నే నెఱుకపరచుకొనుటకొక చక్కని యవకాశ మొసగెనుకదా! (ప్రకాశముగ) కుసుమకోమలులారా! మీరా పులికి భయపడ నక్కరలేదు. నేనిదే వెడలి దానిం జంపి మీ భయమును నివారింతును. (నిష్క్రమించును.)

సావి:—(ఆశ్చర్యముతో సత్యవంతుని పరీక్షించుచుండును.

వాసం:—అమ్మా! ఈతఁడెవరో రాకుమారునివలె గన్పట్టుచున్నాడే. లేకున్న నాప్రక్కనున్న మునికుమారులు భయపడుచుండ నితఁ డుత్సాహముతో పులి నెదుర్కొనంబోవునా?

సావి:—నెచ్చెలి! నీవన్నది నిజమే.

గీ. కాంచుమావంక నొకతూరి కలికి యున్న
పరశుధారల మెకమును బడఁగఁ జేయు
నతని లాఘవంబును గాంచ నద్భుతంబు!
అతుల శౌర్యంబు మునులందు నరుదు కాదె!

(స్వగతమున) ఈతని యాకారములు నాస్వప్నమునందు గోచరించిన పురుషుని బోలుచున్నవి.

వాసం :—అమ్మా! పులిని చంపి యాతఁడిదే వచ్చుచుండెను. ఈతఁడే నీ స్వప్నగత పురుషుండేమో!

సత్య :—(ప్రవేశించి) మానినీమణులారా! పులి చచ్చినది. ఇఁక మీరు నిర్భయులరై యుండుఁడు.

వాసం :—మాననీయా! మీ యుపకారము నెన్నటికిని మరవఁజాలము.

సత్య :—(చిరునగవులతో) దాని కేమిలెండు;

తే. గీ. ఆఁడువాండ్రు లివ్విధి యలగుచుండ
కుటిల ఘోరమృగములున్న యటవి నుండ
నేమి కతమో, యెఱుఁగఁజెప్పఁ డెవరు మీరు?
సుంత తెలుపందగిన నింక కాంతలారా!

వాసం :—ఈయమ మద్రదేశాధీశుఁడైన శ్రీ యశ్వపతి నృపాలుని పుత్రిక; నామంబు సావిత్రి, మా రాజన్యుఁడు నేడిక్కడ జరుగుచున్న మునియాగమును జూడఁగ సకుటుంబ పరివారముగ విచ్చేసెను. నా చెలి వృక్షాదిస్వామలను సందర్శింప నీ త్రోవను వచ్చెను.

సత్య :—ఈమె కోరికయెంతయు శ్లాఘాపాత్రమై యున్నది.

వాసం :—మాననీయా! మా కోరిక నొక్కదానిని దయతోఁ దీర్పఁగా ప్రార్థించుచుంటిమి!

సత్య :—మా యాశ్రమమునకు వచ్చిన మీ కంతటి సేవయైనఁ జేయకుందుమా?

వాసం :—మీ రాకారస్వభావాదులుచే నుత్తమ క్షత్రియులవలెను వేషమున మునియువకులవలెను విలసిల్లుచుండిరి. మాకుంగల సందియ మదియే.

సత్య :—అంతియేనా! చెప్పెదను వినుము.

ఉ. ఏనొక రాజనందనుఁడ నేమని చెప్పుదు! దైవనిర్ణయం
బేనను గానసంబున సమేయా విధంబున నిల్వఁగన్నులన్
గానని తల్లిదండ్రులకుఁ గానని పెన్నిధి నేనయైతి సే
వానత వీక్షింతుడనయి వర్తిలుచుంటిని మానినీమణీ!

వాసం :—(జనాంతికముగ) అమ్మా! నీ కోరిన—

సావి :—ఉష్—ఊరకొమ్ము.

(తెరలో)

అమ్మా! రాకుమారీ! రాకుమారీ!

వాసం :—చెలులు వచ్చుచుండిరి. ఆర్యా! మాకు సెలవొసంగుడు. అచిరకాలమున పునర్దర్శన మొదవింపఁ బ్రార్థితుము.

సత్య :—(మోహముతో సావిత్రిని చూచుచుండును.)

వాసం :— }
సావి :— } (కొలదిగ ముందుకు నడతురు)

సత్య :—(అక్కడ పడియున్న పూలదండను దీసి) మానినులారా! మీ పూలమాల నిక్కడ మంచిపోవుచుంటిరా?

సావి :—(స్వగతమున) ఎంతచక్కని చమత్కారము శ్లేషార్థప్రయోగము! (వెనుదిరిగిచూచును)

సత్య :—ఈదండ ప్రియురాలిచేఁ గూర్చబడినదగుటచే నెంతమనోహరముగనున్నది. (సాభిలాషముగ సావిత్రిని చూచును)

వాసం :—(వారిరువురి చూపులను గ్రహించును) చెలీ! పోవుదము రమ్ము.

సావి :—వాసంతీ! అమాలనిటు తెమ్ము.

వాసం :— ఏ పూలజోలి నాకేల! నీవే తీసికొనుము. (సావిత్రి చేతితో నామాల తీసుకొనునట్లుచేయును)

సావి :— }
వాసం :— } (నిష్క్రమింతురు)

సత్య :—(వారిత్రోవనేచూచుచు)

ఉ. ఎక్కడిదానవో రమణి! ఇంతటి తీయని చూపుతూపులన్
మక్కువ తోడనాటి నను మత్తిలజేసెదె! మోహనాస్త్రమో
చక్కెరవింటిజోదు సుమసాయకమోయది! తెల్పవోదు నీ
చక్కనిచూపుఁ జిక్కితిని చాలును మేలములిఁక మోహినీ!

ఓహో! మిత్రులుకూడ వచ్చుచుండిరి వారితో నేగి మునియాగము దగ్గర ప్రియురాలిని చూచెదనుగాక!

(నిష్క్రమించును)

ఇది ప్రథమాంకము

# సావిత్రి

## ద్వితీయాంకము

(గృహారామమునందు వాసంతికా శ్యామలలు ప్రవేశింతురు)

శ్యామ :— వాసంతికా ! రాజకుమారి మున్యాశ్రమమునుండి వచ్చినది మొద లేలకో నిరుత్సాహముగ చూపట్టుచున్నది. ఇందులకు కారణ మెద్దియై యుండును.

వాసం :— కారణమున కేమున్నది ఆనా డాశ్రమమునందొక సుందరాంగుడగు రాజకుమారు నామె కాంచెను.

శ్యామ :— అట్లైన మనచెలి తనహృదయ మాతని కర్పించెనా ? లేక నాతఁడే యామె హృదయమును హరించెనా ?

వాసం :— లేదు. ఆమెయే తనహృదయము నాతని కర్పించి, విఫలానురాగయైనట్లున్నది.

శ్యామ :— చెలీ ! అది యేమి ?

వాసం :— అతఁడు రాజకుమారుఁడయ్యును నేఁటిబీరకాయవతు. అందుచే వనవాసియైన్న వానికి తన నొసంగ రాజదంపతు లంగీకరింతురో లేదో, యను శంకాసంకలితయై సావిత్రి దుఃఖించుచున్నట్లున్నది.

శ్యామ :— అట్లైన నిప్పుడు గత్యంతరమేమి ?

వాసం :— దృఢవ్రతయగు నామె సఫలానురాగ కాఁగలదు. కాని ప్రస్తుతము కొంతకాలము వఱకు నిట్లేయుండును.

శ్యామ :—ఇప్పుడామె మనోవిభ్రమమునకు లోనై యున్నది. మన మేమి చేసిన నామె కూరటఁగలిగింపఁగలము ?

వానం :—ఆమె సఫలానురాగయగుటకు దేవిపూజ చేయింతము. అందుచే నామె కాలజనించి పూజలందు నిమగ్నయై కొంత యుపశాంతి నందగలదు.

శ్యామ :—ఇది మంచియుపాయమే అట్లే చేయుదము.

(ఇరువురు నిష్క్రమింతురు)

ఇది విష్కంభము.

(గృహారామమునందు సావిత్రి యుపవిష్టయై యుండును ఆమె హస్తమున సత్యవంతుని చిత్తరువుండును)

సావి :—ఆహా ! ఏమి నియాకారసౌందర్యము ! ప్రాణేశ్వరా !

ఉ. చెంపకు చాఁతె జేసియయి చెన్నలరారెడు నీదుకన్నులున్
వంపులవింటి సొంపులను వాదములాడెడు కన్నుబొమ్మలున్
బంకజమోహనార్ద్ర విభభవ్యత నొప్పెడు హస్తయుగ్మమున్
సంతసమొప్పు కంఠమును జాలును డెందము దోచ సుందరా !

(శ్యామల ప్రవేశించును)

శ్యామ :—(స్వగతము) ఆహా ! ఈయమ మోహావివశచిత్తయై యొంటిగ నిట్లు వనమందు సంతాపము నందుచున్నది. (ప్రకాశముగ) ప్రియసఖి ! ఈ బొమ్మయేమి ? దీనిని చూచి నీవు బాధపడుటేమి ?

సావి :—శ్యామలా ! ఇది నామనోహరుని చిత్రము. కలలోఁ గాంచిన నా హృదయేశ్వరుఁడు మున్నాటిరాత్రి మనమందు దర్శనమిచ్చెను. నాస్వామి మొదటిచూపులోన నాహృదయమును హరించెను చెలి ! ఈ మహాత్ముని సౌందర్యమును చూడుము !

శ్యామ :—ప్రాణసఖీ! అతఁడు మహాత్ముఁడే కావచ్చును. కాని యాతని కలంకారములుగనున్న కాషాయాంబరమును బరకు వును విస్మరించినవా? ఇది యెక్కడ విచారమమ్మా! నీ వేమి? వనవాసిని ప్రేమించుటేమి? ఆతనికొరకై తప మందుటేమి?

సావి :—చెలీ! ఉపరిని బట్టి వివేకులనుట తగదు. బురదనుండు జనించిన తామరపువ్వు సౌందర్యవంతమైనదిగా లేదా? బుధుజనులచే గౌరవింపఁబడుటలేదా? ముళ్ళకొమ్మపై విచ్చిన గులాబీ యామోదకరంబుగ లేదా? అట్లు వనవాసియైనంతమాత్రమున నాతఁడు నా ప్రేమాస్పదుడు కాకుండునా? అనుకంపా పూరితుండై కులీనుండై సౌందర్యవంతుండై యలరారు నల దారాధనీయుడు కాడా? తిన్నవారికే గారెలరుచి తెలియును గాని తదితరులకు తెలియునా? అట్లె కన్నులారఁగాంచిన నేన యాతని సౌందర్య సౌశీల్యాదుల నెఱుఁగుదును.

సీ. కన్నులలో తమ్మిపూదొన్నలో సిగ్గుల
రుచిర ప్రాభవ దివ్యరోచులందు
చూపులో పూవుల తూపులో సునిశిత
రాగప్రయోగ పరాగమందు!
నడువులో తేనెల మకరంపు మధురాతి
మధురార్ద్ర భావనానుహాసములందు!
నవ్వులో విరిజాజి పువ్వులో శీతలా
గూఢ సమ్మోహన ప్రౌఢిమందు!

తే. గీ. మిసిమి పసలతోఁ గుసుమించి యసము మెరుస
కాయుధంబుల గానగు సాయకముల
వలె నయనములఁ జూపులు పలుకులు హాస
నంబు లొప్పె నాతనియందు నమ్మమమ్మ!

శ్యామ :—అమ్మా! అతఁడద్భుత రూపవంతుఁడే కావచ్చును. కాని క్షత్రియవీరుల కుచితంబు కాని వనవాసమును సేయుట—

సావి :—నెచ్చెలి! అతఁడనన్యసామాన్యప్రతిభాశాలి; పరవీరవాహినీ భయంకరుండు, కాని యంధులై వనవాసమొనర్చుచున్న తల్లిదండ్రులను సేవించు తలంపున నాతఁడు వనవాసియయ్యెను. వ్యాఘ్రసంహారమందే యతని పరాక్రమము గోచరించినది. ఇంతకు నాస్వామి దైవనిర్ణయానుసారంబుగ నరణ్యమున జీవించుట సంభవించెను.

శ్యామ :—(తనలో) ఈమె మన మామహాత్మునియందు లగ్నమయ్యెను. (ప్రకాశముగ) రాకుమారీ! నీవతిమృదుల శిరీష సూనగాత్రివి; వనజీవితమును భరింపఁజాలవు. ఎండకన్నెఱుఁగక దాసదాసీజన పరివృతవై మహావైభవముగ జీవితమును గడుపుచున్న నీవు చిన్నతనముచే నిట్టి సాహసమున కొడిగట్టుచుంటివి.

సావి :—శ్యామలా! సుఖముల కాశించి మునిజన సమాదరణీయుఁడై, 'సత్యవంతుఁ'డను బిరుదంబున నొప్పు నా మహాత్ముని విడువఁజాలను. ఇది నా నిశ్చితాభిప్రాయము. పలుమారు నన్ను విసిగింపకుము. నీకు పుణ్యముండును.

శ్యామ :—(తనలో) ఈమె యభిప్రాయ మచంచలము. కానిమ్ము సావిత్రీదేవి యీమె యభీష్టమును దీర్చి సౌఖ్యమొసంగును గాక! (ప్రకాశముగ) అమ్మా! నీ దృఢవ్రతము సఫలము కాగలదు.

సావి :—(ఆనందముతో) ప్రాణసఖీ! నాకోరిక సఫలమగునా?

(వాసంతిక ప్రవేశించును)

వాసం :—ఆ తప్పక సఫలమగును.

సావి :— ఎట్లెట్లూ ?

వాసం :— ఇట్లు, (అని సత్యవంతుని పటమును సావిత్రి హృదయమునకు హత్తును.)

సావి :— (దీనముగ) చెలీ ! నీకుఁగూడ పరియాచకములా ?

వాసం :— ఇందు హాసమును లేదు ; పరిహాసమును లేదు.

సావి :— (కోపముతో) మతి ఎగతాళియున్నదా ?

వాసం :— ఔను. తాళియుండును తాళి వచ్చును.

సావి :— (కోపముతోఁ బెడముగమును బెట్టును.)

వాసం :— ఓహో పెళ్లికూతురుకు కోపము వచ్చినదే !

శ్యామ :— వాసంతికా ! బాధతోనున్న రాకుమారిని నీవు మఱెంత బాధపెట్టుచుంటివి.

వాసం :— లేదు లేదు. (శ్యామల చెవిలో నేదో చెప్పును. శ్యామల మహానందమును నటించును.) రాకుమారీ ! నీ కొక్క మంచి మాటను చెప్పనిత్తువా ?

సావి :— ఊఁహూఁ !

వాసం :— పోనిమ్ము. నీ కిష్టము లేకున్నను చెప్పెదను. నీ ప్రియుని నీ వనతికాలమున చేపట్టగలవు.

సావి :— చాలింపుము నీ హాస్యము.

వాసం :— హాస్యము కాదమ్మా ! ఇప్పుడే నీ జనకునికడకు వచ్చుచున్న నారదమునీంద్రుని వలన నీ విషయము నెఱింగితిని.

సావి :— (ఆత్రముతో) దివ్యముని యేమనెను.

వాసం :— 'నీ చెలి యభీప్సిత మీడేరును' నని సెలవిచ్చెను.

శ్యామ :— (ఎదుటికిఁ జూచి) అదిగో పూజ్యులగు రాజదంపతులును నారదమునీంద్రులు నిటే వచ్చుచుండిరి.

వాసం:—ఓహో! క్రొత్తగ నిర్మించిన యీయాలయమును దివ్యమునీంద్రునకుఁ జూపుటకు రాజేంద్రులిటు విచ్చేయుచుండిరి.

(అశ్వపతియు, మాళవియు దారి చూపుచుండ నారదుఁడు ప్రవేశించును.)

సావి:—(నిలచి) పూజ్యులగు జననీజనకులకును, మహాత్ముండగు నారదమునీంద్రునకు నమస్కారములు.

నార:—ఇష్టకామార్థసిద్ధిరస్తు.

వాసం:—
శ్యామ:— } రాజదంపతులకును, మునిశ్రేష్ఠునకును నమస్కారములు.

నార:—శుభమస్తు.

సావి:—(అలంకృతమైన పీఠములను జూపుచు) పూజ్యులారా! ఈపీఠముల నలంకరింప ప్రార్థింతును.

(అందరు కూర్చుందురు. వాసంతిక నారదునకును, శ్యామల రాజదంపతులకును విసరుచుండును.)

అశ్వ:—కుమారీ! రాకుమారుల చిత్రపటములను చూచితివా?

సావి:—ఔనయ్యా! చూచితిని.

అశ్వ:—అందెవరిని వరించినావమ్మా?

సావి:—(మౌనము)

అశ్వ:—సిగ్గుపడకుండ చెప్పుము తల్లీ!

సావి:—(వాసంతికకు సౌంజ్ఞ చేయగా, నామె సత్యవంతుని పటము నశ్వపతి కొసంగును.)

అశ్వ:—(పటమును చూచి) ఈతని నెప్పుడు చూచితివి?

వాసం:—రాకుమారి యిమ్మహాత్ముని స్వప్నమునందు గాంచెనట. అప్పటినుండియు నామె యాతనియందు బద్ధానురాగయై యున్నది.

మాళ :—కుమారీ! కలలోఁ జూచినవానినివరించుటేమి ?

అశ్వ :—చెలీ! అది యట్లుంచుము. ఈతఁడాకారంబున క్షత్రియ వీరునివలెను వేషంబున తాపసివలెను గన్పట్టుచున్నవాడు. మునీంద్రా! ఈ సుందరుఁ డిట్లుండుటకు కారణము దయతో సెలవిచ్చెదరా ?

నారద :—రాజా! ఈతఁడు సాళ్వదేశాధీయుండగు ద్యుమత్సేనుని పుత్రుండు పేరు చిత్రాశ్వుండు కాని సద్గుణాధిక్యతచే సత్యవంతుడనియు బిలువబడుచుండెను. రాజ్యభ్రష్టులై యంధత్వమునందిన తల్లి దండ్రులతో నీతడరణ్యవాసమును చేయుచుండెను.

మాళ :—(స్వగతముగ) స్థిరసంకల్పురాలగు నాపుత్రి యితనిని వరించు టెట్లు సంభవించెనో !

అశ్వ :—మునిరాజా! ఈతని గుణగణాదులను దెలుప ప్రార్థింతును.

నారద :—రాజా! ఈతఁడఖిల విద్యాపారంగతుఁడు నిరుపమానఖండన పండితుఁడు ప్రసిద్ధ సుందరాకారుఁడు తన సత్యసంధతచే సత్య వంతుండని పిలువంబడుచున్నవాఁడు. కాని ప్రస్తుతము రాజ్య భ్రష్టుడై యున్నవాడని చెప్పితినిగదా !

అశ్వ :—కుమారీ! ముని వాక్యములను వింటివికదా!

సావి :—జనకా! వింటిని.

అశ్వ :—నీయభిప్రాయమును మార్చుకొంటివా ?

సావి :—లేదు.

మాళ :—తల్లీ! ఘోరారణ్య వాసమున నెట్టిదో యెఱుగక పలుకు చుంటివి. జాగ్రత్తగా నాలోచించుకొమ్ము.

తే. గీ. కుసుమ కోమల గాత్రివి ఘోరవనము
నందు మున్నెందు కష్టంబు నందలేవు
నీవు పొందెడి బాధల నేను కాంచ
లేను నీకు నాకు నటుల లేదు శాంతి.

సావి:—అమ్మా! అనుభవశాలినివై సకలధర్మములెఱింగిన నీవ యిట్లనిన నే నేమి చెప్పుదును.

చం. అతుల భయంకరంబగు మృగాళికిఁ దావయి యొప్పుసీమలో
వెత లధికంబులంచు నువు ప్రీతిని దెల్పునదంత సత్యమ
మ్మా! తరుణికెందు కష్టసుఖముల్ సమమౌచు ధరిత్రి నొప్పెడిన్
బతివ్రతయైనచో ననెడి పల్కు నసత్యముకాదె మాతరో!

ఆర్తిమొదల కష్టములకు భయమంది వరించిన వ్యక్తిని విడచి వేరొక్కని వివాహమాడుట పతివ్రతాస్త్రీ ధర్మమునకు వ్యతిరిక్తమగును. జననీ! 'ఇష్టమున్నచోట కష్టముండు' దను నీతిని బోధించినది నీవ కాదే? మాతయు మామయు సౌధములందు సుఖించుచున్నను నేను నాయత్తమామలకును, భర్తకును సేవకురాలి చేకదా! అప్పుడున నైన వైభవములు లెక్కకువచ్చునా? అధరములగు సంపదల కాసించి సుస్థిరమగు సతీత్వధర్మమును విస్మరింపజాలను. ఇకనైనా మీరు యెదుట మా నాడినమాటలకు క్షమింపుడు.

మాలి:—అమ్మా! లేక లేక కన్నసంతతి యగుటచే నీవు పుత్రికతో నిట్లాడుచుంటివి

ఉ. నీవొక రాకుమారి వెటులీ లవంక ఫలాశనంబుల
న్నావన కంటకావృత పథాంతర సంచరణంబులందునన్
గావినో నారబట్టనో వికారముగా ధరియించుచుండి యే
వేవో సపర్య లవ్విధిని వెల్లనరింతువొ సౌఖ్యమొల్లకన్?

అశ్వ:—నిన్ను ప్రాణంబునకు ప్రాణముగాఁ బెంచి సకల కళాభ్యాసనం బొనరించి యానందించుచు మే మొక గొప్పకుటుంబమునకు వియ్యాలవార మగుదుమనునాశ నిట్టడవిఁగాచిన వెన్నెలఁ జేతువా తల్లీ!

కం. అమ్మా! నీదగు తగుసే
మమ్మే మాకు సకల సుఖమని తలపోయన్
మమ్మీవిధిఁ జేయుచు శో
కమ్మున నిడుదె వనవాసి కాంతుని కొఱకై ?

సావి:—తల్లిదండ్రులారా! మీకు నాయందున్న యపారానురాగముచే నిట్లనుట ధర్మమే. కాని నామనంబునఁ గోరినవరుని విడనాడి తుచ్ఛములును, క్షణభంగురములు నగు సంపదల కాసించి వేరొకని వివాహమాడుట ధర్మమే? ధర్మవ్యతిరిక్తమగు కార్యాచరణంబునకన్న నాత్మహత్యయే యుక్తము కాదా?

నార:—(స్వగతముగ) ఆహా! ఈమె మనోదృఢత్వ మెంత యద్భుతంబు! (ప్రకాశముగ) అమ్మా! విధివశమున నీ నాథున కేదైన గష్టము వచ్చునేమో! అది యాలోచించితివా?

సావి:—మునిచంద్రా! విధివశమున వచ్చు నాపదనుగూర్చి యోచించిన నేమి ప్రయోజనముండును? నాభర్తకాపద ప్రాప్తించుట విధివశమైయుండుటచే నేనొక పరిపాలకునే పెండ్లియాడినను విధి తనకార్యమును నిర్వర్తించుకొనకుండునా? వచ్చెడి యాపద లరణ్యమున నుండినను సౌధమున నుండినను రాకతప్పునా?

నార:—అమ్మా! అపాయమన్న నింకొకటికాదు. ప్రాణాపాయమే ప్రాప్తించిన నేమిచేయుదువు?

సావి:—(దీనముగ) తల్లీ! జగజ్జననీ! అమంగళనాశనీ! శరణు! శరణు!

అశ్వ:—స్వామీ! పుత్త్రిక నరణ్యవాసికి భార్యగా నొసఁగుటకే భీతిలుచుండిన మాకీమాట యశనిపాత మయ్యెనే! అతఁ డరణ్య

వాసియేగాక నల్పాయుష్కుండైనచో మాపుత్రిక దుఃఖము నెట్లుచూచి సహింపఁగలము. ముద్దుబిడ్డా! నీ పట్టువిడచి చిరకాయుండగు పురుషుని పెండ్లాడి మానయనానందకరముగ సుఖింపుము.

సావి:—మునీంద్రా! మీరుపచరించినది నిక్కమా?

నార:—అమ్మాయీ! అబద్ధములాడుటవలన నాకేమి యొదవును?

సావి:—(స్వగతమున) ఆహా! ఎంతకష్టము.

అశ్వ:—అమ్మా! మునిపలుకులు విశ్వసింపుము. మామాట వినుము.

సావి:—జనకా! నాకొఱకై విచారింపకుడు. నావిధి వైపరీత్యము నకు మీరేమిచేయఁగలరు? నాయభీష్టమున కంతరాయమును గలిగింపకుడు. సర్వము జగజ్జననియగు సావిత్రీదేవి కటాక్షము.

మాళి:—అల్పాయుష్కుని ప్రేమించుట తగదు తల్లీ!

సావి:—రాత్రులందుండని సూర్యునివరించుట పద్మములు మానునా? అట్లే యల్పాయుష్కుండైన సనుగుణవంతుని ప్రేమించుట నేను వెనుదీయను. అదృష్టముండిన నాతని యాపద తప్పవచ్చును.

నార:—పెద్దలమాటలు పెడచెవిని పెట్టుట తగదు.

సావి:—సురముని! మీకు తెలియని భవిష్యద్విషయంబు లుండవు. కాని విధిని తప్పింప నేరికిని తరముకాదు. నా నిశ్చయము 'బుద్ధి కర్మానుసారిణీ' యను నుడి నాశ్రయించి యున్నది. నన్ను మరల్పఁ బ్రయత్నింపకుడు.

అశ్వ:—కుమారీ! ఇట్లే నిశ్చయించితివా?

సావి:—జనకా! పలుమాటలేల? త్రికరణశుద్ధిగా నిది యేనానిశ్చయము.

అశ్వ:—(విచారముతో) దేవీ! ఏదియేమైనను బిడ్డయభీష్టమే తీర్ప వలసియున్నది.

మాళి :—చెప్పఁదగినంతవఱకుఁ జెప్పితిమి. మీఁద దైవచిత్తము. బాలికనిచ్చిన సావిత్రీదేవియే బిడ్డను కాపాడునుగాక !

నారద :—(స్వగతమున) ఇంతటి చిత్తస్థైర్యముగల యీమె యభినంద నీయురాలు. ఈమె పవిత్రాభిప్రాయములకు దేవతలు సంతృప్తులయి, యీమె కోరికను దీర్తురు. అట్టి దేవకరుణకు పాత్రముగు నట్టిమెకొక మంత్ర ముపదేశించెదనుగాక ! (ప్రకాశముగ) రాజా ! నీ కుమార్తె యభీష్ట మనివార్యము. కావున నామె కోరికనే తీర్పుము.

అశ్వ :—చిత్తము.

నారద :—(జనాంతికముగ) అమ్మా ! సావిత్రీ ! నీకు వివాహమైన సంవత్సరమునకు నీ భర్తకు ప్రాణాపాయము వచ్చును. నీపాతి వ్రత్యదీక్షకు నే నానందించితిని. కావున నీకొక మహామంత్ర ముపదేశించెదను. త్రిరాత్రోపవాసానంతర మా మంత్రమును పఠించినచో నీ కెంతటి దివ్యపురుషులైనను దర్శనీయు లగుదురు, ఎంతటి దూరప్రయాణమైన సుగమమగును. ఇదినీ భావి యైశ్వర్యమునకు పునాదియగును. బిడ్డా ! సావిత్రీదేవి యనుగ్రహమున నీవొక సాధ్వీమణిగా విలసిల్లుదువు గాక !

సావి :—మహాప్రసాదము.

నారద :—రాజా ! మాకు వేళయైనది. దేవీపూజకు చనుదుమా?

అశ్వ :—దేవర యాజ్ఞ !

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

# సావిత్రి

## తృతీయాంకము

(తపోవన ప్రాంతమున సత్యవంతుఁడు ప్రవేశించును.)

సత్య :— భగవంతుని సృష్టిపై పుణ్య మెంత విలాసవంతమైనది. ఏమిది?
ఈ చల్లనిగాలి యొకనాఁడు నిదురకు కారణమై నేఁడేలకో కల
వరమునకుఁ దావగుచున్నది!

ఉ. ఓమలయానిలా! సుగమనోజ్వల వీచుల నాపినావె ప్రే
మానుల కోమలాంఘ్రి కుసుమావళిఁ దాకను నాట్యమాడగా?
నీ మధుసౌరభాళి మననేరని బాధను జల్లు దేల బా
లామణి నాకొనర్చిన విలాసములం దలపోయు వేళలన్?

ఆహా! ఆమె నాకొనర్చిన విలాసములను మఱువవలెనన్నను మఱపునకువచ్చుటలేదు. ఆమె యెంతటికుసుమకోమలగాత్రియో యంతటి వజ్రకాఠిన్యహృదయకదా! ఆమె చూపులందున్న చాంచల్యమావంతయు హృదయమునందు లేదు. ప్రాణసఖి యెంతచెప్పినను వినక నామె స్వప్నగతపురుషుని వరించుటకే నిశ్చయించి యెంతటి హృదయ దృఢపటిష్ఠతను జూపెను! ఆమె వయోరూపలావణ్యము లేమని పొగడగల వాఁడను!

ఉ. మించును తళ్కుపాటులను మించును వెన్నెల నవ్వునందు న
మ్మించును తేనెవాక్కులను మించును కోమలమందు పూలనే
మించును దేవకాంతగ భ్రమించును డెందము నామెఁగాంచఁగా
మించును జన్మజన్మలఁ దమించును భార్యగనంద నాసతిన్!

ఆ! ఇదియంతయు నటియాస. నక్కడ యెక్కడా! దేవలోక మెక్కడ? అతిభయంకరారణ్యమృగ ప్రకరనిబిడోగ్రారణ్యవాసినగు నేనెక్కడ? అతిసుకుమార వైభవోపేతయగు నాయతివ యెక్కడ! ఇదియంతయు యువకోద్రేకమే కాని వేఱొండుకాదు.

తే. గీ. కవికి యౌవనోద్రేకికి గర్భదరిద్రు
నకును చింతయూహలు కల్గుఁ బ్రకట గతిని
భావనాబలాధికతనో! వలపుచే తొ!
కడుపు నిండెడి పనిలేని యిడుము వలనొ!

ఏమైనను నావంటి నిర్భాగ్యున కాయువతీ లలామ పునర్దర్శన భాగ్యము లభించునా?

(శాంతవ్రతుఁడు ప్రవేశించును.)

శాం:—మిత్రమా! పూవులను గోసితివా?

సత్య:—లేదు.

శాం:—మరియేమి చేయుచుంటివి?

సత్య:—ఏదో యాలోచించుచుంటిని.

శాం:—నీ వాలోచించున దేదో నీకే తెలియునట్లు చమత్కరించుచుంటివే! నీవీమధ్య నేలకో పరధ్యానముగా నుండుచున్నావు. నిద్రకూడ పోవుటలేనట్లు తోచుచున్నది.

సత్య:—(తనలో) నాబాధ యీతని కేమి తెలియును?

(వీరవ్రతుఁడు ప్రవేశించును)

వీర:—కోంపములిగినది. మిత్రులారా! త్వరపడుడు! త్వరపడుడు! ఊఁ—'అలసాద్యదమృతం విషం'

సత్య:—మిత్రమా! ఏమట్లు కలగుండు వడితివి? నీభయకారకు లెవ్వరో యెఱిగింపుము! వారిసంగతి కనుగొనెదను.

వీర :—ఆమాటలు నీటిలో మూటలు. ఉన్నమూటముల్లె సర్దుకొని పిదప మాట్లాడుదుము. శారద్వతా! త్వరపడుము.

శార :—అసలు విషయమేదో తెలుపవోయీ మహాప్రభూ !

వీర :—చతురంగబల సమన్వితుండై యొక మహారాజు మనముని పల్లెపై దండయాత్రకు వచ్చెను.

శార :—మిత్రమా! నీవు నేతిబీరకాయ వంటివాడవు సుమా! నీపేరు వీరవ్రతుడైనను నీవు భీరవ్రతుడవు. ఎంతటిరాజు వచ్చినను సత్యవతుని చెంతనున్నంతవరకు మనకే యాపదయును రాదు.

సత్య :—(ప్రక్కకుఁజూచి) మిత్రమా! నీమాటలు నిజము. ఆవచ్చుచున్నరాజు దురాత్ముండగు నుగ్రసేనుఁడు వాఁడే మారాజ్య సర్వస్వమును హరించి మమ్మీవిధమున నడవులఁ గ్రుమ్మరుచుండఁ జేసెను. మాజాడ నేడు గ్రహించి వాడు మాకొఱకే వచ్చుచున్నవాఁడు రానిమ్ము. వానియంతమును గనుగొనెదను.

శా. సర్వోర్వీస్థలి దోచి రాజ్యమును హస్తప్రాప్తమైనంతటన్
గర్వాంధత్వమునంది యంధులను కోశంబందు నావృద్ధులన్
నిర్వాసుల్గ నొనర్చి శాంతిఁగనవే నీచోగ్రసేనా ? దయా
సర్వంబుల్ విడనాడినావె మృతి యాసన్నంబునైనంతటన్.

సరే కానిమ్ము.

ఉ. చాలును నీ దురంతములు చాలెను నీకలు నీకు పోఁ
గాలము దాపురించుటనెగా మునిపల్లెను ముట్టడించి
వాలము సేయనేల కరవాయెనె ? దుష్టుడా? ఉగ్రసేనుఁడా!
మేలు చిత్రాస్యుఁడా! శత్రులు మీరావికె వచ్చిరి చావసిద్ధమై !

శారద్వతా! నీవిక్కడనేయుండుము. వీరవ్రతా! నీవేగి నాథను వును దెమ్ము. ఈలోపున నేనును, శారద్వతుఁడును వారిగమనంబును బరీక్షింతుము.

వీర :—అట్లే చేయుదును. (నిష్క్రమించును)

(నేపథ్యమున)

అమాత్యవరులారా! ద్యుమత్సేనుని యునికిని, సత్యవంతుని యునికిని కనుగొనుడు.

సత్య :—(రౌద్రముతో) పరవీరవాహినీ తుహినసంహార చిత్రభానుండగు చిత్రాశ్వుండిందేయున్నాడు మోరుఁడా! విపులదివ్యదీధితికిరణ గోచరుండగు చండభానుని సన్వేషించుటకు దివిటీలు కావలెనా? సమధిక సమరోత్సాహ సమృద్ధుండును, ద్యుమత్సేన ప్రాణసంరక్షకుండును, భవదీయ ప్రాణసంహారకర కంకణాబద్ధుఁడునునగు సత్యవంతుండిందేయుండ నెమకగనేలా? ముంజేతి కంకణంబునకద్దమేల? రమ్ము! నీశక్తిసవ్యక్తమ్ము సేయుము "ధరణీరాజ్యం వీరభోజ్యం" వీరుఁడైనచో గెలువుము భీరుఁడైనచో తొలగిపొమ్ము.

(వీరసేనుఁడు బాణతూణీరములతోడను, వింటితోడను ప్రవేశించును)

వీర :—వీరాగ్రేసరా! ఇవిగో శరాసన తూణీరములు (ఇచ్చును.)

సత్య :—(వాటిని చేకొని) సెభాష్!

చం ఇది సుదినమ్ము నేనుకద యెప్పటినుండియొ కోరినట్టియీ
కదనము లభ్యమయ్యె నిఁకఁగాంచుఁడు తీవ్ర విరోధి వీరశీ
ర్షదళన లీలఁ గూరుచు శరంబు కరాతి కిరీటప్రసర
త్న్పదను రంగవల్లులను ధాత్రిని దీర్తును మంజుళంబుగన్!

(నారి సారించుచుండును).

(పురోహితుఁడు క్రోధ(?)ఁజూప నశ్వపతి ప్రవేశించును.)

అశ్వ :—(తనలో) ఆహా! సమరోత్సాహముతో మూర్తీభవించిన రుద్రునివలెనున్న నాతఁడే సత్యవంతుండై యుండనోపు!

ఓహో! సుందరమగు తామరపువ్వును బురదలోఁ బుట్టించు బ్రహ్మ యీ సుందరాకారుని వనవాసినిగఁ జేసెనుగదా! ఈ యువకుండు వీరశృంగారములకు నిలయము.

పురో:—మహారాజా! కొంపముంచి యీతఁడు మనపై శరములను సంధింపఁడుకదా?

అశ్వ:—ససైన్యముగ వచ్చిన నన్నుంగని తన శత్రువుగా నీతఁడెంచి యుండవచ్చును.

పురో—ఎందుకైనను మంచిది. మనమువచ్చినపనిని తెలుపుటమంచిది. (బిగ్గరగా) సత్యవంతా! మేము నీకహితులముకాము. మేము కార్యవాదులము గాని ఖడ్గవాదులముకాము.

సత్య:—(నిరుత్సాహముతో) ఏమీ! మీరు కార్యవాదులా! నా సమరోత్సాహమును సన్నగిల్లించితిరే! నిరాయుధుఁడై, పురోహితయుక్తుండై వచ్చిన యీ మహారాజు నాటి రాకుమారి జనకుండు కాఁడుగదా!

అశ్వ:—సత్యవంతా! మాతాపితా సహితుండవై సుఖముగా నుంటివా?

సత్య:—భవదనుగ్రహమున సేమముగా నుంటిమి.

అశ్వ:—పూజ్యులగు నీ జననీజనకు లెక్కడున్నారు?

సత్య:—వారినతి దూరముననున్న పర్ణశాలయందుండిరి.

వీర:—మమ్మత్యాదరంబునఁ జూచు భవన్నామమును వినుపింప ప్రార్థింతుము.

పురో:—మునికుమారులారా! ఈ మహారాజు మద్రదేశాధీశుండగు నశ్వపతి నృపతి.

సత్య :— } ఈ రాజోత్తముని సందర్శనమున మేము ధన్యులమై
వీర :— } తిమి. స్వామీ! తమ రాకకుఁ గతంబెద్ది ?
శార .— }

పురో :—సత్యవంతా! నీకు మహారాజు తనకు సావిత్రీ వరమున జనించిన సావిత్రిని నీకిచ్చి వివాహమొనర్ప నిశ్చయించెను.

వీర :— } తథాస్తు.
శార :— }

సత్య :—(ఆనందమున) అవినయమును నా తల్లిదండ్రులతో మచ్చటించుటకు దయచేయుడు! (త్రోవచూపును)

అశ్వ :—పూజ్యుల దర్శింప నిదే వచ్చుచున్నాఁడను.

సత్య :—(తనలో) అహా! నాకోరిక దీరుచున్నదికదా!

(అందఱు నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము.

# సావిత్రి

## చతుర్థాంకము

(విష్ణుశర్మ గృహము — విష్ణుశర్మ ప్రవేశించును.)

విష్ణు:— మల్లికా! మల్లికా! ఇది యెక్కడకో పోయినది. నా యదృష్ట వశమున నిది తొందరగా రాకున్న గ్రుడ్డిలో మెల్ల. ఏమి బాధ! హరహరా! పగవాడికైన ముసలికాలమందు పడుచు పెళ్ళము వలదు. వలదు స్వామీ! వలదు. కాటికి కాళ్ళు చాచిన నాకేల కాంతా వ్యామోహము పుట్టెనో?

శ్లో. "వలిభిర్ముఖ మాక్రాంతం
పలితై రంకితం శిరః
గాత్రాణి శిథిలాయంతే
తృష్ణైకా తరుణాయతే"

అనినట్లు శరీరపటుత్వము తప్పినను దురాశ నవయౌవనముగనే యున్నది. లేకున్న

సీ. మళ్ళిన వయసులో మరలఁ దగుల్కొని
పెండ్లియాడగ నాకుఁ బిచ్చియెత్తె
బిడ్డలు పెండ్లాము లిహలోకమును వీడ
మూడవదానిఁ బెండ్లాడినాను
పడుచుపెండ్లానికి వలపులఁ దీర్పగా
ముష్టెత్తినను నాకు ముక్తి లేదు

అదినాకు సతియని యనుకొనుటేగాని
ముసలికంపునకది మూల్గుకొనును

గీ. వృద్ధుఁడనయిన నాకేదొ పెద్దదిక్కు
గ సతిని దలఁచితినిగాని గడుసుముండ
పడుచు పోకడలను బోయి భర్తననిడి
వరుస నెంచక నామూపు వాయఁగొట్టు.

దీనికొఱకై పట్టరానివాళ్ళ కాళ్ళను బట్టి. యెత్తరానిముష్టి నెత్తుచున్నాను. ఎంతచేసిన నీ గండ్రగత్తెముండకు నామీఁద దయలేదు. పెట్టి పుట్టినవారి కిల్లొక స్వర్గము. ఇల్లాలొక రంభ యందురు. కాని నావంటి దురదృష్టవంతునకట్టి యాశలేదు. దీనితో క్షణమొక యుగముగను, బలుకొక పిడుగుగను నడచుచున్నవి. ఈనాడు నాకు దాని యాగ్రహమో యనుగ్రహమో! అంతా కర్మానుసారముగదా! (నుదురు కొట్టుకొనుచు) మల్లికా! మల్లికా! ఎక్కడనుంటివే?
(గుమ్మము దగ్గఱనున్న మల్లికకాలు తగిలి క్రిందఁబడును)

మల్లి:—దిక్కుమాలిన చచ్చినాడా! కండకావరమెక్కువగానున్నదే? రోగముతోచచ్చి మూలపడియున్న నామీఁద నీపస చూపించెదవా? మందూ మాకూ లేనేలేదు కాని మాయదారి సరసం! ప్రొద్దుటనగా నూరిమీఁదకి బలాదూరుపోయి యిప్పుడు వచ్చి 'మల్లికా! మల్లికా! యని పీక తెగిన మేకపోతులాగ అరుస్తావేం?

విష్ణు:—మల్లికా! నీవు కనుపించకపోయిన యెడల నాకు మతిపోతుంది. అందుచే నట్లు పిలచితిని

మల్లి:—అబ్బో! మాటల్లో తేనె కురిపిస్తావు. నీ కింత మతిపోయేట్లయితే నన్నిలా మట్టిబొమ్మలా గుంచుతావా?

విష్ణు :— ఏమి చేస్తున్నావే ? తెచ్చినదాని నంతటిని నీకే యిచ్చుచుంటినిగదా ?

మల్లి :— ఈవేళ యేమి తెచ్చేవు ?

విష్ణు :— (భయముతో నణకుచు) ఈనాడేమియును దొరకలేదే.

మల్లి :— ఓరి చచ్చుముండాకొడకా ! సిగ్గులేకుండా 'ఏమీ దొరకలేదే' అంటున్నావురా ? చేతులాడించుకొంటూ వస్తే వండివరగేస్తానికి ఇక్కడేమున్నదనుకున్నావు ? ఇదేనా నువ్వు ఇచ్చేదంతా ? దరిద్రుడా ! ప్రక్కింటి పుల్లమ్మను చూడు ! పెట్టిన నగ పెట్టను; కట్టినబట్ట కట్టను. దాని యదృష్టం ! దానికి మంచి మొగుడు దొరకేడు.

విష్ణు :— దాని మొగుడు కూటసాక్ష్యములనిచ్చి ధనమును సంపాదించుచున్నాడు.

మల్లి :— ఏ ముఖాని కా వెలుగుకూడా లేదుగా !

విష్ణు :— ఏమి చేయనే ? ఏపని చేసినను కలిసివచ్చుటలేదు. ఇంతకును నీ యదృష్ట మట్లుండగా—

మల్లి :— ఓరి గర్భదరిద్రుడా ! నా అదృష్టాన్నే నిందిస్తావా ? ఇదిగో నీ అదృష్టం ! చూసుకో (వీపుపగిలేట్లు రెండుచరచి,

(నిష్క్రమించును.)

(తెరలో)

విష్ణుశర్మా ! విష్ణుశర్మా ! లోనికి రావచ్చునా ?

విష్ణు :— (తనలో) ఈ కంఠము రామదీక్షితులుదా ? సరే–రండాగర్భమువలె భార్యా కృతావమానము గుప్తకరముగదా ! ఇప్పటికి గాంభీర్యతనే నటించవలెను. (ప్రకాశముగ) దీక్షితులూ ! లోనికిరమ్మా !

(రామదీక్షితులు ప్రవేశించును)

విష్ణు :—ఇటు వచ్చితివేమి ?

రామ :—నీ కృష్ణాజిన మొకటి కావలసి వచ్చితిని.

విష్ణు :—నీ కృష్ణాజినముండగనే నాదాని నడుగుచుంటివేమి ?

రామ :—రాజుగారింట పెండ్లి యగుచున్నది. సకుటుంబముగ నక్కడ కేగవలసియున్నది. అందుచే దాని యావసరము వచ్చినది.

విష్ణు :—ఏరాజుగారింట పెండ్లి ?

రామ :—అశ్వపతి మహారాజు తన యేకైకపుత్రికయగు సావిత్రిని సాళ్వరాజపుత్రుండగు సత్యవంతున కిచ్చి మహావైభవోపేతముగ వివాహ మొనర్చు చున్నాఁడు.

విష్ణు :—నాకీసంగతి తెలియలేదు సుమా !

రామ :—ఇప్పుడైన మించిపోయిన దేమియును లేదు. అర్థిజనకల్ప భూజముగు నశ్వపతి మహారాజు కనకవర్షమును గురిపించు చున్నాఁడు. ఆలస్యమును చేయక సకుటుంబముగ రమ్ము.

విష్ణు :—అట్లే చేయుదును. మా యావిడనుగూడ నెట్లో యొప్పించెదను. లోనికిరమ్ము. నీకు కృష్ణాజిన మిచ్చెదను.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

(తెరయెత్తగా నరణ్యరంగము. సత్యవంతుఁడు ప్రవేశించును)

సత్య :—(స్వగతమున) ఏకైక పుత్రికను విడువంజాలక నశ్వపతి మహారాజీ యరణ్యమందే వసించియుండెను. పుత్రికాప్రేమ యెంతటి దృఢమైనది. ఆహా ! ప్రియురాలెంతటి యుత్తమ

సౌశీల్యవతి! అంధులగు నాతల్లిదండ్రులను సేవించి యామె యీచోటికే వచ్చుచున్నది. ఆశ్రమ జీవితానుకూలముగ నున్న యీ యమ సహజ సౌందర్యవైభవ మనన్యసామాన్య కదా!

సీ. చిలుకలు సిగ్గిల పలుకుఁ దీపులతోడ
'నాథా!' యటంచును నవ్వునొకట
నెమలులు నేర్వఁగా కమనీయ రవముతో
'జీవితేశ్వర!' యని చీరు నొకట
కోకిల లడలఁగాఁ గులుకు గొంతులతోడ
'ప్రాణేశ్వరా!' యని పలుకు నొకట
తుమ్మెద బెగ్గిల నిమ్ముగా కమ్మగా
'ప్రియసఖా!' యనుచును బిలచు నొకట

గీ. మెత్తనగు చేతులఁ బదము లొత్తుచుండు
నుదయవేళలఁ బూజల ముదముఁగూర్చు
నాశ్రమంబును మురపించి యమరసుఖము
లమరఁ జేయుచుండు నొకట విమలచరిత!

అహా! ఏమి యీనడకలోని వయ్యారము.

(సావిత్రి ప్రవేశించును)

సావి:—నాథా! ఇందుంటిరేమి?

సత్య:—ప్రేయసీ! నీ సహజ సౌందర్యామృతమును గ్రోలుచుంటిని. రాకుమారివి, సుకుమారివినగు నీ వెంతటి కష్టము లందు చుంటివి?

ఉ. ఈ మునిపల్లెనుండి యిటులీవిధి భామిని బృందమెల్లకన్
గోమలి నాకు భార్యవయి ఘోరమ్ముగాళి చరించుచోట నీ

ప్రేమ లతాంత బృందమునఁ బ్రీతిని యర్చన సేయుచున్నను
న్నీ మహనీయ మంత్రమున నెట్టులొ బంధితుఁ జేసితే సఖీ!

నీయపురూప సౌందర్య గుణాదులీ వన్యఫలాశనములకును, కుటీర వాసమునకును, వల్కల ధారణమునకును తగినవా?

సావి:—ప్రాణేశ్వరా! భర్త యెట్లుండునో భార్యయు నట్లే యుండవలెనను విషయము మీకుఁ దెలియనిది కాదు. కాని నాయందు మీకుండిన విశేషానురాగమున నట్లు కించపడుచుండిరి. అదియుంగాక నీ వనరామణీయకం నాకెంతయు ముదావహంబుగ నున్నది.

* గీతమాలిక — లేమపాదాలమించెడి లేతచిగురు
సతత హరితమై యొప్పారు పత్రతతులు
గలగలని యాకులఁ గదపు గాలి రొదలు
ముట్టినంతనె విచ్చెడి మొగ్గ గములు
విచ్చి మకరందమును జార్చు విరుల వరుస
తేలు మకరందమున నోల్కు తియ్య తేనె
తేనె త్రాగగ నెగిరెడి తేఁటి కదుపు
ముదముఁ గూర్చెడి నెప్పుడు నెమలిఁ గనఁగ
రాజ్యసౌఖ్యంబు కన్నను రమ్యమగుచు!

మఱియు

* ఉ. తుమ్మెద నట్టనంబులును దోరపుఁ గోయిలసాసి పాటలో
కమ్మదనంబుఁ బూల నవకమ్మును గీరములాడు మాటలం
దుమ్మదనంబు నెమ్మినపుటా త్రిడిఁ దీర్చుచుఁ బారు చల్లనౌ
కమ్మని తెమ్మెరల్ ముదముఁ గల్గగఁ జేయఁగ రాజ్యమేలకో?

* ప్రభాత్ సంచికయందు 1948 నవంబరులో ప్రచురింపబడిన పద్యములివి.

స్వామీ! ఇంతకన్నను వేఱొక్క విశేషమున్నది.

తే. గీ. పాలవెన్నెల జిలుగుల పసలతోడ
విరియు మీ చిరునగవుల మురియునాకు
స్వర్గసుఖములు మందార సాంద్రఛాయ
లొక్క లెక్కకు రావన్న నిక్కువంబు!

నన్నుఁ గూర్చి యిట్లనుటయేగాని మిమ్ముఁగూర్చి మీరు తలంచుట లేదు సకలభోగభాగ్యములఁదులతూగవలసినమీరు వనవాసక్లేశము నందుటలేదా? అట్టి మీకన్నను నేను గొప్పదానినా? మీరున్న చోటునే నాకన్నిసుఖంబులున్నవి.

సత్య:—ప్రియురమణీ! నీవంటి భార్య నందుటకు నేను పూర్వమేదో సుకృతి మొనర్చితిని.

సావి:—నాథా! పూజ్యులగు నీ జననీజనకు లిటు విచ్చేయుచుండిరి. నన్ను విడువలేక స్వపురంబున కేగలేక క్లేశపడుచున్న నాజనకుని గాంచుట నాకు బాధను గలిగించుచున్నది.

(శైబ్యద్యుమత్సేనులును, మాళవ్యశ్వపతులును సపరివారముగ బ్రవేశింతురు.)

అశ్వ:—ద్యుమత్సేన రాజేంద్రా! నాదొకవిన్నప మాలకింపుడు. మదీయైకపుత్రికయగు సావిత్రికి నాథుండగుటను జేసి సత్యవంతుండు నారాజ్యాధిపత్యమున కర్హుండు కావున నాతఁడే మన రాజ్యపాలన మొనర్చును. మనమందఱము సుఖముగనొక్కచో నుందముగాక!

ద్యుమ:—అశ్వపతిమహారాజా! మీకు మాయందున్న సమాదర భావమున కెంతయుఁ గృతజ్ఞులము. మీయభిప్రాయమునకు

చిరంజీవి సమాధాన మొసంగును కుమారా! మామగారి మాటలకు బదులుచెప్పుము!

సత్య:—జనకా! చెప్పుటకేమున్నది. పరభాగ్యోపజీవి నిత్య దుఃఖ భాగు లందొక్కడని పెద్దలు మీరెఱుంగకపోరు. మద్రేశ్వరా! మీరేలు రాజ్యము మాకు పరరాజ్యము కాదందురు. అయిన నొక్క విశేషమున్నది. స్వభుజబల సమార్జిత రాజ్య పాలనంబునె రాకుమారు లాకాంక్షింతురుగాని భార్యా పరలబ్ధ ధాత్రి నేలుట కియ్యకొనరు. ఇది తమకును దెలియును. కాల వశంబున మారాజ్యమును మేముజయింప సమకట్టితిమి, కావున తమ యాజ్ఞను నెఱవేర్పనందులకు క్షమింపఁగోరెదను.

అశ్వ:—(స్వగతమున) తేజోనిధియగు నీ రాకుమారుని యాత్మాభిమానము శ్లాఘనీయము. (ప్రకాశముగ) మహారాజా! మీ యిష్టమున కెదురుండదు. మీకునచ్చిన విధముగానే యొనర్పుడు. కుమారీ! సావిత్రీ! నీ కోరికప్రకారము నీకు నచ్చిన భర్త కిచ్చియే వివాహ మొనర్చితిమిగదా! నిన్ను నాదగ్గఱ నుంచుకొని చూచి యానందింప నాశించితిని; కాని దైవనిర్ణయ మింకొక్క విధంబున నున్నది. కావున తల్లీ! పుట్టినింటికిని మెట్టినింటికిని వన్నెయును, వాసియును దెచ్చి పెట్టుము.

మాళ:—ముద్దుబిడ్డా! లేక లేక కలిగిన నిన్ను చూచుకొని యింత వఱకు నానందించితిమి. కాని యిప్పటినుండి యెట్లు జీవించుటో తెలియుటలేదు.

గీ. ద్రాక్షతీగలు ప్రాకిన దాడిమలను
గలువలును గమలములున్న కొలనుఁ గాంచ

నీవు తలపునఁ దోఁచిన నిలువఁగలవె
ముదమునకు నీవు లేకున్న ముద్దుబిడ్డ !

శ్యామ :— ప్రాణసఖీ ! నీవులేని యుద్యానవన మెడారి కదా మాకు ! నీ ముఖదర్శనము లేకుండ నెట్లు మనగలమో !

వాసం :— వీణారవమును వినినను, చిలుకలను గనినను నీవు జ్ఞప్తికి వచ్చుచుండ మాకు కాలమెట్లు గడచును.

సావి :— చెలులారా ! మీరును దుఃఖించుచుఁ గర్తవ్యమును మరచుచుంటిరి. జననీజనకులకు నేను లేని కొఱంతను మీరుఁ దీర్పవలయును. జననీ ! సర్వమెఱింగిన నీవునట్లు దుఃఖించుచుంటివా ? శ్యామలా వాసంతికలను నాకు బదులుగా జూచుకొని యానందింపుము.

మాళ :— వదినగారూ ! నేటినుండి యీబిడ్డ మీబిడ్డ. అనుభవజ్ఞులగు మీకు వేరుగ చెప్పనక్కరలేదు తల్లిచాటున నింతవఱకుఁ బెరిగిన ముద్దుబిడ్డ నెట్లుచూడవలయునో మీకు తెలియును. ఈమె భాద్యత యంతయును మీదే. (సావిత్రి హస్తమును శైబ్యహస్తమునం దుంచును.) కుమారీ !

సీ. అత్తమామల నెంతో చిత్తశుద్ధిని గొల్చి
యతిథిసేవల పట్లమతిని నిల్పి
పతిని పూజించుటే పరమ ధర్మము నెంచి
సద్గ్రంథ పఠనంబు సలుపుచుండి
దైవభక్తి మదిని దప్పక నెలకొల్పి
పేదవారినిఁగృప నాదరించి
బంధుజనులమీఁద బాంధవంబు నెరపి
హితులకు హితమైన గతిని మెలఁగి

గీ. పుట్టినింటను విఖ్యాతి పొందునట్లు
మెట్టినింటను మైత్రిని మెలఁగఁ జేసి
భారతాదర్శ ధర్మంబు పరగునట్లు
సౌఖ్యమందుము సావిత్రీ! సంతతంబు!

సావి:—అమ్మా! నీ విడినయానతి నౌదలఁదాల్చి నెరవేర్తును.
నెచ్చెలులారా! మాయమ్మ నానందింప జేయుచుండుడు.

శ్యామ :— } ప్రాణసఖీ! నీయాజ్ఞానుసారము వర్తింతుము.
వాసం :— }

అశ్వ:—తల్లీ! నిన్నుమరల నెన్నడు గాంచుదుమోకదా!

సావి:—(తల్లిదండ్రులను కౌగలించుకొని దుఃఖించును.)

మాళ:—(సావిత్రితల నిమురుచు) అమ్మా! విచారింపకుము. మేము నప్పుడప్పుడువచ్చి నిన్ను చూచుచుందుము.

(నేపథ్యమున)

సూతశ్రేష్ఠులారా! మద్రేశ్వరులు మహారాజ్ఞ సమేతంబుగ నిజపురంబునకు బయలుదేరుచుండిరి. తేరులను సన్నద్ధ మొనరింపుడు.

అశ్వ:—ద్యుమత్సేన మహారాజా! మాకానతిండు పోయివత్తుము.
తల్లీ! సావిత్రి! దుఃఖింపకుము. నీ ధనానిల్లో నీ ఖ్యముగ నుండుము. దేవీ! రమ్ము.

(అందఱు నిష్క్రమింతురు)

(మల్లిక ప్రవేశించును)

మల్లి:—అమ్మగార్లు! అందఱు పోయేరు. ఇంక ఏడిసంగతి కనుక్కుంటాను. ఈవేళతో సంగతి తేలిపోవాలి వచ్చేటప్పుడు ఎంతో చెప్పేను. వృథాశ్రమపడి వెళ్ళడమేకాని మనకేంకావలసిన

వస్తే జరగవన్నాను. ఏమీ వినకుండా గుడ్డెద్దు చేనులో పడ్డట్టు ప్రయాణం పెట్టేడు స్వంతినగ లేనేలేదు పోనీ మెరుగు నగైనా తెచ్చిపెట్టకుండా పదిమందిలోను దిష్టిబొమ్మలాగ నిలబెట్టేడు వస్తున్నావమ్మా! సరే. ఈవాజమ్మని రెండు వాయిస్తా అప్పుడు కాని తెగులు కుదరదు. (చెట్టుకొమ్మవిరచి చేత్తో పట్టుకొని యొకప్రక్కను నిలచియుండును.)

(విష్ణుశర్మ ప్రవేశించును)

విష్ణు:—మల్లికా! మల్లికా! ఇది సాధారణముగా పలికేరకముకాదు. చీరా జామార్లు, వెండిచెంబు, వెండిపీట వచ్చినను దెయ్యపు కంటిముండ దీనికి తృప్తిలేదు. దీనిని చావగొట్టి బుద్ధి చెప్ప వలెను. మహా వేయించుకు తినుచున్నది రాక్షసిముండ.

మల్లి:—(నెమ్మదిగా వచ్చి, వీపుమీదనొక దెబ్బకొట్టి) దిక్కుమాలిన చచ్చినోడా! నేను రాక్షసిముండనా! అంతేలే. ముండను కాకపోతే ముత్తయిదువునా? నువ్వు బ్రతికినా చచ్చినట్టే ఏసుఖమింత్యులేని చవటదద్దమ్మవు నీకు నేను రాక్షసిలాగే కనుపిస్తాను. నేను రాక్షసినే-బ్రహ్మరాక్షసిని (ఒక దెబ్బవేసి)-విష్ణు రాక్షసిని (ఇంకొక దెబ్బకొట్టి) రౌద్రరాక్షసిని (దబదబ బాదుచు) శాకినిని, డాకినిని, యక్షిణిని, తెలిసిందా! చావు!

విష్ణు:—చచ్చేనేవ్! చచ్చేనేవ్!

మల్లి:— చచ్చేవా! బాగాచావు-మళ్లీ పుట్టకుండా చావు (కొట్టును)

విష్ణు:—(నమస్కరిస్తూ) నీకు నమస్కారాలే. నన్నెందు కేడిపిస్తావు. నీ కాళ్లుపట్టుకుంటా. నన్ను వదలిపెట్టు.

మల్లి:—పట్టినే వదలేస్తానా? నిన్ను మెడలిరగగొట్టి మరీ వదలేస్తాను. (కొట్టును.)

(రామదీక్షితులు ప్రవేశించును.)

రామ :—(ఆశ్చర్యముతో) విష్ణుశర్మా ! ఇదేమిటి ?

విష్ణు :—(కళ్లు తుడుచుకొంటూ తనలో) ఈతనిప్పుడే వచ్చియుండును. మనసంగతి తెలిసియుండదు. (ప్రకాశముగ) దీనితో బాధపడలేక చావగొట్టుచున్నాను.

రామ :—ఏ కోతలు తగ్గించు దానితో చావుదెబ్బలు తినకున్న నీవు దానిని కొట్టినంత ఫలితము.

మల్లి :—ఏరా ముచ్చుముఖం ముండాకొడకా ! నావ్వేవడవురా ? ' అది ' ' అది ' అంటున్నావు. నేనేమన్నా నీ పెళ్లాన్ననుకున్నావా ?

రామ :—శివశివ ! వెయ్యిపాపములు చేసినను నీ వంటి దంటుముండ భార్యగావలదు.

మల్లి :—అమ్మ వచ్చినాడా ! ఎంతసొగరు నీ సంగతి కనుక్కొంటానుండు. నీకూడా రెండు అప్పచ్చులు వాయనమిస్తా. (కొట్టబోవును.)

రామ :—(మల్లికచేతిలో కొమ్మను బట్టుకొని) నీ మాటలు నాదగ్గఱ సాగవు. జాగ్రత్త !

మల్లి :—బాబోయ్ ! నాయనోయ్ ! నన్ను చంపేస్తునాడల్లోయ్ !

(శారద్వతుండును వీరవ్రతుండును బ్రవేశింతురు)

రామ :—<br>విష్ణు :— } మునికుమారులారా ! దీనిమాటలు నమ్మకుడు.

విష్ణు :—నాయనలారా ! ఇది నాభార్య నన్ను చావగొట్టుచు, నడ్డు వచ్చిన పెద్దమనిషిని గూడ కొట్టఁబోవుచున్నది.

13

శార:—అమ్మా! స్త్రీలట్టి యత్యాచారములకు గడంగరాదు. సావిత్రీదేవిని చూడుము. రాకుమారియైన నామె భర్తకెంత సేవచేయుచున్నదో.

మల్లి:—ఒరేయ్! కుఱ్ఱకుంకల్లారా! మీకేం తెలుసురా! నచ్చిన మగడికెన్ని సేవలైనా చెయ్యవచ్చు. ఈ ముసలిముచ్చు నచ్చకపోతే యేంచేస్తాను.

విష్ణు:—ఒసేయ్! నేను నచ్చలేదూ?

మల్లి:—ముమ్మాటికీ నచ్చలేదు.

విష్ణు:—నేను సన్యసిస్తాను సుమా! తరువాత విచారిస్తావు.

మల్లి:—నచ్చని పెళ్ళాంతో తన్నులు తినేదానికన్న సన్యసించడమే మేలు. నివ్వలాచేస్తే నాకేభయంలేదు. తప్పకుండా సన్యాసివైపో.

విష్ణు:—ఇదిగో జంధ్యాం త్రెంపవేస్తున్నాను. తరువాత—

మల్లి:—తరవాత గిరవాతలేదు. సన్యసించడానికూడా ధైర్యం చాలని చవట దద్దమ్మవు. పడుచు పెళ్ళాంతో కులకాలనుకుంటే ఎలా?

విష్ణు:—అంతవరకూ ముదిరింది? విశ్వసించలేని పెళ్ళాన్ని పోషించుటకన్న దైవచింతనము మేలు. (జంధ్యమును త్రెంపివేసి) మునికుమారులారా! నాకు తారకమంత్రము బోధనసేయుడు. నేటినుండి నాకీ సన్యాసాశ్రమమే శరణ్యము. నేటితో నాకు జ్ఞానోదయమయ్యెను. "ఇహసంసారే బహుదుస్తారే"

శార:—సరే ఆశ్రమమునకరమ్మా. మాగురువుగారియొద్దకుం దీసుకొని వెళ్ళెదను.

విష్ణు :—తొందరగాపోవుదము. నడువుడు.

(అందఱు నిష్క్రమింతురు)

మల్లి :—పెళ్ళాన్ని సుఖపెట్టలేనిమగడు ఉంటేనేమి లేకపోతేనేమి ? సాకని వదలిపోయింది. అమ్మయ్యా !

(నిష్క్రమించును.)

ఇది చతుర్థాంకము.

---

# సావిత్రి

## పంచమాంకము

(ఆశ్రమప్రాంతము. విష్ణుశర్మయు వీరవ్రతుడును ప్రవేశింతురు)

వీర :—విష్ణుశర్మా ! నీభార్యకు జబ్బుచేసినదంట నీకు తెలియునా ?

విష్ణు :—మిత్రమా ! ఆ పేరెత్తకుము. నేను సంసారబంధములనుండి విముక్తుడనైతిని. అంతియెకాక మహాసాధ్వీమతల్లియగు సావిత్రి వంటి మానినిఁ గాంచినపిమ్మట మల్లికను భార్యయనుటకు వీలున్నదా ? కులవయోభేదము నెంచక వృద్ధతపస్వినీ జనులామెయం దెంతటి గౌరవమును ప్రదర్శించుచుండిరి !

వీర :—సుగుణప్రవర్తనకు వయోకులంబులు గణనీయములు కావు. సుగుణు లెవ్వరిచేనైన బూజనీయులు. అట్లే సావిత్రియు బూజనీయురాలు. ఆమె యీమునిపల్లెకు వచ్చియొక వత్సరమయ్యెను. కాని యామె యందఱి హృదయములందును గౌరవస్థాన మాక్రమించుకొన్నది. మూడు దినములనుండి యామె నిద్రాహారపానీయములు నొల్లక నహర్నిశలోక పుణ్యవ్రతి మాచరించుచున్నది. ఆమె దివ్యహస్తములనుండి తీర్థప్రసాదముల నందుట కెందఱుమునీంద్రులు వచ్చుచుండిరో చూచితివా?

విష్ణు :—చూచితిని.

వీర :—మనము నచ్చటకేగి దేవీదర్శనముచేసి, తీర్థప్రసాదముల నందుదము రమ్ము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

(ఆశ్రమము. సావిత్రి పూజానిమగ్నయై యుండును.)

సావి :—తల్లీ జగజ్జననీ! నీశక్తి యనంతము, ననుపమానము. మున్ను త్రైలోక్యవాసుల కతిభయంకరులై, త్రిమూర్తులకజేయులై, హింసారతులై యొప్పిన శుంభనిశుంభాది రాక్షసులను నీయుగ్రవిక్రమమున సంహరించి జగమును నిష్కంటకమును జేసితివి. నరసుర సిద్ధకింపురుష నాగవక్షచ్చరాదులకజేయుండై మున్ను మిన్నుగానక సంచరించిన మహిషాసురుని ద్రుంచి సకలప్రాణుల కానంద మొదవించితివి. మునుమూర్తులైన నీమాయావిభ్రమములకు లోనై యుండవలసిన వారలేగదా! అట్టినిన్ను మానవమాత్రురాలు ననుభవశూన్యురాలునగు నొక యువతి స్తోత్రముఁ జేయఁగలదా? కొండంత దేవతకు కొండంత ప్రతి

నిన్ను పూజింపఁగల సమర్థులెవరు ? జగజ్జననివగు నిన్ను నేనెన్న గలనే ?

ఆ. వె. దుష్కృతాచరణులు దుష్టాత్ములెవ్వరైన
నిష్కృతింద నెంచి నిన్నుఁ గొలువ
శుభములంద నింక శుభము లందగలేన
నేను నిత్యభక్తి నిన్నుఁ గొలిచి ?

కం. కడుభక్తి నీదు పదముల
విడువక నున్నట్టి నన్ను గడపఁగదమ్మా !
యిడుములను గుడువనీయకఁ
గడు వాత్సల్యంబుఁ జూపఁ బుజమని గౌరీ !

(ధ్యానానంతరము కూడ నున్నవారలకు ప్రసాదాదుల నొసంగగా వారందఱు నిష్క్రమింతురు.)

సావి :— ఈనాడే కదా నాథునకెద్దియో యపాయము ప్రాప్తింపనున్నదని నాడు పూజ్యుండగు నారదమహర్షి వచించెను. అయ్యాపద యెంతటి భయంకరమైనది కానున్న దయామయుండయి యామహర్షి నాకు మంత్రముపదేశించెను ? అది తలంచుకొన్న గుండె బ్రద్దలగు నంతటి దుఃఖము వచ్చుచున్నది. అబలనగు నేనేమి చేయగలను ? పరమదయాంతరంగయగు సావిత్రీదేవియే నన్ను కాపాడవలయును అంతకన్న నాకు వేరొక్క శరణ్యము లేదు. ఈనాఁడు నేను నాథుని విడువకుండ ఛాయవలె ననుసరించెదను. పెమ్మట భారమంతయు నా జగజ్జననిదే. అల్లదే నా నాథుండును కందమూలాదులను సేకరించుట కడవికిఁ బయనమయి యిటే వచ్చుచుండెను.

(సత్యవంతుఁడు పరశుహస్తుఁడై ప్రవేశించును.)

సత్య :—(స్వగతమున) ఆహా! మూఁడురోజు లహోరాత్రము లుపవాసి దీక్షానిరతిని గ్రహించియు తేజాబిల్లి కేకవలె నీ యమ మిగుల దర్శనీయమై యొప్పుచున్నది (ప్రకాశముగ) దేవీ! నీ వొన ర్చిన పూజ విజయవంతముగ నెరవేరినది కదా!

సావి :—(చిరునవ్వులతో) ఆర్యపుత్రా! నమస్కారములు. సావిత్రీ దేవి కటాక్షమున వ్రతము సమాప్తమైనది. నాథా! ఇదే లోకమాత ప్రసాదము. స్వీకరింపుము. ఇవి ముని మంత్రా మంత్రితాక్షతలు.

సత్య :—(అమెయిచ్చినవాటిని భక్తితో దీసుకొనును.) కోమలీ! నేనడవి కేగి సమిధలను ఫలాదులను దెత్తును. నీవు నీ కార్యము లందు నిమగ్నవు కమ్ము.

సావి :—నాథా! నాదొక్క కోరిక యున్నది.

సత్య :—దేవీ! ఇది సుదినము.

కం. కోరవు నేటివఱకు నే
కోరికయును లేక లేక క్రొత్తగనీవే
గారామున నన్నడిగిన
కోరిక యేదైన నఁదీర్తుఁ గోరుము దేవీ!

సావి :—నేడు మీతో నేనును వనమధ్యంబునకు వత్తును. అట్లనుగ్ర హింపుడు అదియే నాకోరిక.

సత్య :—(ఆశ్చర్యముతో) ఏమేమీ! ఆహారపానీయముల నందక మూఁడు దినములనుండి యుపవాసమున్న నీవా నాతో నా నట్టడవికి వచ్చెయుట ఇట్టికోరకను నీవు కోరుదువని నే నను కొనలేదు.

సావి :—సత్యప్రియా ! నాకోరికనుదీర్ప ప్రార్థింతును.

సత్య :—అయ్యో ! ఏకోరికనైనఁ దీర్తునంటినే ! చూడఁ జూడనది నట్టడవికి వచ్చుటయా ! దేవీ ! అదియొక మహోగ్రారణ్య మధ్యభాగము. అక్కడ మదేభవ్యాఘ్రవ్యాళ సింహ శరభాదులు విచ్చలవిడిగా సంచరించుచుఁ జూపరుల కత్యంత భయమును గలుగఁజేయును. కావున—

సావి :—దేవా ! నేఁడు నాప్రార్థనము వినుఁడు. నాపైనున్న యనురాగముతో మీరిట్లనుచుండిరి. కాని మీసముఖమందు నాకే భయమునుండదు. కావున నా వేడికోలును త్రోసిపుచ్చకుఁడు.

సత్య :—ప్రాణసతీ ! నీకాయాసము కలుగునని యట్లంటిని నీకింత కోరికయున్నచో దప్పక రమ్ము.

సావి :—ధన్యురాలను.

(ఇరువురు నిష్క్రమింతురు.)

(అడవిలో సావిత్రీ సత్యవంతులు ప్రవేశింతురు.)

సావి :—నాథా ! ఇయ్యటవీస్థలమెంతో సుందరముగనున్నది. ఇది సంతోష విషాదములకు కూడలి స్వామీ ! అప్రక్కనున్న కమలాకరమెంత నయనానందకరముగనున్నది. అందు లెక్కకు మిక్కిలిగా చుక్కలవలె విచ్చిన తామరపూవు లెన్నియో యున్నవి.

సత్య :—ప్రేయసీ ! పూవులను గోసి తెత్తు నీవిందే యుండుము. (అని పరుగెత్తును)

సావి :—(ఆత్రముతో) నాథా ! నాథా ! నాకుఁ బూవులువలదు. అయ్యో ! చాలదూరమేగెనే ఈనాఁడు నాథుఁడేమిచేసిన కష్టము

ప్రాప్తించునోయని భయపడుచుండ స్వామి పద్మాకరమున దిగుటేమి, దినములు సరిగాలేనప్పుడు ప్రమాదము లెక్కడ కెక్కడనే ప్రసక్తమగును.

సత్య:—(పూవులతో ప్రవేశించి) ప్రియా! భయపడుచుంటివేల? చూడు మీ పుష్పము లెంతసుందరముగ నున్నవో! (ఆమె జడయందు రెండు పుష్పములనుంచి) ఇప్పుడు నీవు సాక్షాత్ లక్ష్మివలెనుంటివి.

సావి:—నాథా! ఈ పూవులో నిమ్మకిల్ల పడియున్న తుమ్మెదను గాంచుడు. పాపము! దీనికొఱకే కాబోలు నీతేటి యింత వఱకును వచ్చినది.

సత్య:—దేవి! మ తగిలిన దానిని కదుపకుము. లేచినప్పోడనే యది నీ ముఖమును పద్మమనుకొని బాధింపగలదు.

సావి:—నాథా! అటుగాంచుడు! అయ్యో! ఆ పోతుపావురమును డేగ తరుముకొని పోవుచున్నది.

సత్య:—పాపము! పెంటి ప్రియుని కొఱకా డేగ వెంటపోవుచున్నది. అన్ని పశుపక్ష్యాదులందును ప్రియావియోగము దుస్సహము కదా!

సావి:—(ఆనందముతో) ఆహా! డేగకు కరుణకలిగినట్లున్నది మగపావురమును వదలి యది యాకాశమార్గమున పోవుచున్నది. తిరుగ నవి రెండును గలసి వచ్చుచున్నవి.

సత్య:—ఆహా! జంటకెంత సంతోషముగా నున్నదో! ఓహో! దేవీ! ఇటుజూడుము!

సావి:—నాథా! ఎంతలో ఘనమేఘము లాకసము నావరించుచున్నవి. అయ్యో ప్రభంజనము చెలరేగుచున్నది. ఇంక

మన మొక్క క్షణమైన నాలస్యము నొనర్పక గృహమున కేగ వలెను. పూజ్యులగు జననీజనకులు మనకొఱకై యెదురు చూచుచుందురు.

సత్య:— దేవీ! అట్లే చేయుదుము. నేటి పనియంతయు నించుమించుగ నయిపోయెను కాని కాష్ఠసేకరణము మిగిలియున్నది. అదిగో కనుపించుచున్న ద్రుమమునుగొట్టి తెచ్చెదను. (గొడ్డలి భుజము మీద వేసుకొని, తనలో) అబ్బా! తలభారముగా నున్నట్లున్నది. (నిష్క్రమించును.)

సావి:—(భర్త వెళ్లిన ప్రక్క కనుగొని) ఏలకో నాథుడా శాఖను బ్రద్దలు చేయుటకు సందేహించుచున్నట్లుండెను. ఈ ప్రక్క కారు చీకట్లను గ్రమ్ముచు మేఘములు వ్యాపించుచున్నవి. తల్లీ! సావిత్రీ! దీనులను మమ్ము రక్షింపుము! అయ్యో! నాథుడు గొడ్డలిని క్రిందపడవేసి తలపట్టుకొనెనేమీ!

(తెరలో)

దేవీ! బాధ! శిరోబాధ! భరింపలేను. రమ్ము. నా కూత నిమ్ము!

సావి:—(ఆత్రముతో) నాథా! (పరుగెత్తుకొని వెళ్లి సత్యవంతుని చేయి పట్టుకొని తీసుకొని వచ్చును. ఆమె తొడపై నతండు తలపెట్టుకొని విశ్రమించును.)

సావి:—నాథా! ఏమట్లు బాధపడుచుండిరి.

సత్య:—అబ్బా! బాధ! చెప్పజాలను. బా—ధ! దే—

సావి:—(భయ దుఃఖములతో) ఆ! ఆ! నాథా! నాథా!

సత్య:—(కనులు మూసుకొని మౌనముగనుండును.)

సావి:—నాథా! అయ్యో! కనులు మూసుకొంటి వేమి? స్వామీ! ఒక్క సారినావైపు చూడుము. పూరేకుల సోయగముతో కండ్లను మూసితివేమి. నాతో మాటాడవా? ప్రణయకోపమా? —కాదు కాదు. (శ్వాసచూచి) —ఇది ప్రళయతాపమే నాకు. నాథా! అయ్యో! నన్ను నిర్గారణ్యమధ్యమున నొంటరిఁ జేసితివా! శ్వాసలేదు! చలనములేదు. ఇఁక దిక్కేమిటి? జీవితేశ్వరా! నీవప్పుడే శరీరవృద్ధుడవయితివా? నిరవధికానురాగముతో, పాల వెన్నెలలను వెదజల్లు చిఱునగవుతో "ప్రేయసీ!" యని నన్ను పిలువవా? క్షణము నేనాశ్రమమునఁ గనఁబడకుండిన వ్యాకులచిత్తుఁడవై నాకొఱకు పలవించి పిలచు నీమధురకంఠ స్వరము నాకింక వినిపింపవా! ఒక్క క్షణముక్రితమే నన్ను కమలాలంకృతను జేసి లక్ష్మీవలెనుంటివని మురిసిపోతివే అట్టి నీయనురాగబంధములను త్రెంపి నన్నేకాకిని జేసితివా? అంధులైన నీ జననీ జనకులను పుత్రవియోగాకులాత్ములను జేసి విషాదసాగరమున ముంచిపోతివా! నిరంతరము కంటికి రెప్పవలె వారిని కాపాడు నీదీక్షనేమొనర్చితివి నీసుందర కంఠనినాద శ్రవణంబు లేకుండ వారెట్లు మనగలరు? దైవమా! మాపచ్చని దాంపత్యమును జూచి సహింపక నిట్లొనర్చితివా? మేము నీకేమి యపకృతి నొనర్చితిమి! లేక నాడు మహర్షి చెప్పిన జోస్యమును నిదర్శనపూర్వకముగఁ జూపింప నాసించితివా? దయామయుండవను బిరుదునంది నిర్దయాకృత్యముల నొనర్చుచుందువా? నిరంతర పితృసేవా పరాయణుండును, నిత్యసత్యవ్రత విలసితుండును, నిరతానురాగ పూరితుండును, సకలసద్గుణ పరిపూర్ణుండును, సాధుజనానంద కరుండును, వైరి వీర దుర్వార పరాక్రమోపేతుండు నగు నాప్రాణేశ్వరుని చూచి సహింపలేకపోయితివా? లేక నట్టి సుగుణాకరుండు భూలోక

మున నుండరాదని యిట్లొనర్చితివా! నిన్ను దూరిన లాభమేమి? తల్లీ సావిత్రీ! శాంకరీ! సర్వ శుభంకరీ! అపారకృపామయవగు నీవు నన్ను రక్షింతువను నాశతో జననీ జనకులు వలదనిన నీవివాహమును జేసుకొంటిని. నావిశ్వాసము నీయందు సడలినదో లేక నాదగు పాతివ్రత్యమే సడలినదో—లేకున్న నిట్టి వైపరీత్యము సంభవించునా? ఏదియెట్లున్నను పంచభూతములసాక్షిగ నేను నాథ రథము విడువజాలను. జీవితేశ్వరా! నాకేడుగడయగు నిన్ను బాసి యుండజాలను. ఎక్కడికేగితివో చెప్పుము. నేనును నీవెంటవత్తును. నాథా! హృదయేశ్వరా! మాటపలుకవా? (భర్తమీదపడి దుఃఖించును.)

(యముఁడు ప్రవేశించును)

యము:—ఏమిసాహసము! నారదా! నాతోనా నీ పరిహాసములు! ఎవఁడు సకలప్రాణి సమూహ భయంకరుండో, యెవడు దుర్ఘటకార్య దీక్షాసఫలుండో, యెవడు సర్వస్తుత సకలధర్మ కర్తృండో, యెవఁడు చతురానన వరప్రేరిత పూర్ణ పరేతలోక సామ్రాజ్య ప్రాజ్యప్రాష్టో మనంతరాధ నాథుండో వానినే పరిహాసింతువా దివ్యముని! సరే. నేనెట్లు ధర్మబద్ధమగు నావిధి నిర్వహణమునందు కృతకృత్యుఁడను కాకుందునో చూచెదనుగాక! (సావిత్రిని చూచి) ఏమిరా! ఈ దివ్యతేజమెక్కడిది! ఓహో! అధిక తేజోవిరాజితయై యొప్పుచున్న నీ మానినీమణి యీతని భార్యయగు సావిత్రి! ఈమెను నొప్పింపకుండ నేనీతని ప్రాణములను దప్పింపవలెను. (పాశహస్తుఁడై సత్యవంతుని సమీపించును.)

సావి :—(భర్తవక్షముపైనున్న ముఖమెత్తి) ఎక్కడిదీ దివ్యకాంతి! మహానుభావుఁడగు నీతని రాకయే యీ కాంతికి కారణము కావచ్చును. నీలనీరదసమున్నతాకారుండై, పాశహస్తుండై యొప్పు నీతనిమూర్తి గంభీరశాంతమయ్యు భయంకరంబుగ నున్నది. ఈ మహాత్ముని రాకకారణం బెద్దియై యుండునో? (నమస్కరించుచు) స్వామీ! నీ యాకృతియందలి దివ్యదీధితులను బట్టి నీ వెవఁడవో దివ్యపురుషుండవని నేనూహించితిని. కష్టకాలమందు నా కూరటఁ గల్పించుటకై లోకమాతచేఁ బంపఁబడిన దివ్యుఁడవా నీవు? అట్లయిన నా గోడు వినుము. కందమూలఫలాదులను సేకరించుటకై యడవికి వచ్చి నా నాథుం డమిత శిరోవేదనకు లోనై యిట్టి యిడుమ నందెను. దిక్కులేదని వ్యథనొందుచుండిన నాకు నీ వకారణబంధుఁడవై గోచరించితివి. స్వామీ! నా భర్తబాధను దీర్చి నన్ను రక్షింపుము. (నమస్కరించును)

యము :—(స్వగతమున) అయ్యో! ఈమె యెంతటి యమాయకురాలు, ఈమె భర్తప్రాణముల హరింపవచ్చిన నన్నే యాతని రక్షింప వేఁడుచున్నది. కానిమ్ము. కర్తవ్యనిర్వహణమందు కృపకు తావులేదు. (ప్రకాశముగ) సాధ్వీ! నేను మానవుల కగోచరుండను; పరేతాధిపతినగు యముఁడను. నన్ను నీవు నీ పాతివ్రత్యప్రభావమువలన గనుఁగొనఁగల్గితివి. ప్రస్తుత కార్యమును వినుము.

గీ. అధికపుణ్యంబులను ధాత్రి నాచరించు
సజ్జనుల ప్రాణములఁ గొనఁజాల రక్ష
దీయ భృత్యు లప్పట్టులందే స్వయముగ
వచ్చి వాటినిఁ గొంపోవు వాఁడనతివ!

నీ భర్తయు నట్టి పుణ్యచరిత్రుండే యగుటంజేసి నేనాతని ప్రాణములను గొనిపోవవచ్చితిని. ఇక నేను వెడలవలసియున్నది. (పాశమును సత్యవంతునిపై ప్రయోగించును.)

సావి :— ఇంకేతని నేమని ప్రార్థింతును. అలతికాలంబున నానాథుని జీవములనీతఁడు గొనిపోవును. అహో! ఇట్టి కష్టకాలమున నాకు సాహాయ్యమొనర్చువారెవ్వరు. తల్లీ! సావిత్రీ! నీకు భర్తృరాలనగు నాకిట్టి కష్టము ప్రాప్తింప మిన్నకుందువా? యముని వెంట నరుగ నున్న నాకు సాహాయ్యమొనర్పుము. ఓపంచ భూతములారా! నానాథుని శరీరమును గాపాడుడు! ధర్మమూర్తీ! పరేతరాజా! నానాథుఁ డేయపకృతి నొనర్చెనని నీవితని ప్రాణంబుల హరింపనుంటివి? భార్యాభర్తలను విడదీయుట తగనిపనియని నీకు తెలియకుండెనా? స్వామీ! కరుణింపవా? నామొరాలింపవా? చెక్కిన రాతిస్తంభమువలె వాక్కుడిగి యుంటివేమి? మాటాడవా! నాప్రార్థన మంగీకరింపుము! నీపాదములకు నమస్కరింతును. (నమస్కరించును—యముఁడు నిష్క్రమించును. ఆమె తలయెత్తిచూచి) ఓహో! నిర్దయాహృదయుఁడవై వెడలుచుంటివా? తల్లీ! సావిత్రీ! నిభర్తృకురాలి మొరాలించి పాలింపుము! (నిష్క్రమించును)

[తెరయెత్తగా మహారణ్యరంగము—యముఁడు ప్రవేశించును]

యముఁడు :— ముల్లోకములందలి చరాచరంబులకు ప్రాణంబులకన్న నమూల్యమగునది భౌతికముగ వేరొండు లేదు. అట్టియసువులను విధ్యనుసారముగ దీయుట నాపనియైయున్నది ఇది కఠిన కార్యమే యగును గాక! కాని నాధర్మ నిర్వహణ మిదియే కదా! (వినుచు) ఓహో ఈ సాధ్వీమణి దీనాలాపములతో

నా వెనువెంట వచ్చుచున్నదే! ఎంతటిసాహసము! కానిమ్ము ఇదియంతయు భయంకరారణ్య ప్రదేశమని నచ్చఁజెప్పెదను.

[సావిత్రి ప్రవేశించును.]

సావి:—ప్రాణేశ్వరా! నన్నువిడచిపెట్టి యెక్కడకు పోయితివి?

యము:—సావిత్రీ! ఇంతటి సాహసమా! ఇది సుందరోద్యానవనమని నీవుభావించితివా? ఈ భయంకరారణ్యమున నడుగిడ నెంచితివేమో! అది యసంభవముసుమా!

గీ. కటికి చీకటిలోఁ గన్ను గానఁబోదు
అతి భయదకంటకంబుల నడుగు పడదు
దారుణ మృగాళిమధ్యన దారిలేదు
వలదిచట నడువవలదు లలితగాత్రి!

నీ వెంత శ్రమపడినను ఫలితము శూన్యము. అట్టిచో వృథాశ్రమంబున నీ కుసుమకోమల గాత్రంబును గష్టపెట్టకుము.

సావి:—స్వామీ! సకలధర్మవేత్తలరగు మీరే యిట్లనిన నేనింకేమన గలదానను? పతిమార్గానుగమనమగునదియే సతియను విషయము తామెఱుఁగనిదే? అట్టియెడ నా పతిని విడచి నేనెల్లు పోవగలను. నేను నా ప్రాణేశ్వరుని కర్ధాంగిని. నీవు నాభర్త ప్రాణములతో బాటు నా ప్రాణములను గూడఁగొని పోవుచుంటివి. ఇఁక నన్ను రావలదని వారించుట న్యాయమా! మఱియు నీవంటి దివ్యపురుషుని దర్శనమువలన నరులకు శుభంబు లొనగూడునని స్మృతి పురాణేతిహాసంబులు ఘోషించుచున్నవి. కాని నీ దివ్యదర్శన మందియు మందభాగ్యురాల నగు నేనిట్టి కట్టడిబాములకు లోనగుటయే ధర్మమా?

యముడు :— (స్వగతమున) ఏమి యీమె శాస్త్రనైపుణ్యము! (ప్రకాశముగ) విదుషీమణీ! 'జాతస్య మరణం ధ్రువం' మ్మను మాట నీవు నెఱింగినదే. కాని పుణ్యపురుషుండగు నీభర్త సత్కర్మాను ష్ఠాన సిద్ధివలన క్షణభంగురముగు పాంచభౌతిక దేహమును విడచి, పునర్జన్మ రాహిత్యమాది దివ్యశరీరముతో దేవత్వము నందగలఁడు. ఇంక నేను కేవలము నిమిత్తమాత్రుఁడను. సర్వము కర్మఫలాధీనము. కావున నధమజన సామాన్యముగు దీర్ఘ విచారమును విడచి యుత్తమజన సంసేవ్యముగు ధీరత్వమును భజించి వెనుకకుఁబొమ్ము.

సావి :— స్వామీ! నీవు పూజ్యులగు పితరులకు పతివి. సకలచరాచర జీవరాసులయందును సమానభావమును బ్రకటించు సమవర్తివి. సకలధర్మమర్మజ్ఞానివగు ధర్మరాజవు నీవే యుండగ నావంటి దీనురాలికి దిక్కెవ్వరు? మైత్రియు స్నేహము సప్తపదాధీనమను సుభాషితము కలదుగదా! దానం జేసి యొకరితో నొకరేడడుగులమేర నడచినను, లేక నొకరితో నొకరేడుమాటలు మాటాడినను స్నేహము కుదురుచున్నది. అందుచే నేను యోజనములమేర నీవెంటవచ్చి సప్తాధిక పదసంభాషణము నెఱపి నేను నీకాప్తురాలనైతిని. అట్టి నాకేనీవు సహాయము సేయవా? సాధు సాంగత్యంబు సకలార్థసాధనంబు కదా! నా ప్రార్థనమే వ్యర్థమైన నేనింకే యర్థము నందగలను? అంధులై రాజ్యభ్రష్టులై యడవిస్థలముల ననదలవలె మమ్మాగానక నా యత్తమామలెంతె దుఃఖించుచుండిరో కదా! ఇంతటిని దుఃఖాగ్నికింధనములను చేయుటపాడియే?

యముడు :— మానినీ! నీవాక్కు లమృతమయములు. నీయుత్తమామల యందు నీకున్న యమితాదరణభావంబు శ్లాఘాపాత్రము. నీకానం

దము కలుగునట్లు నీయుత్తమాంగులకు దృష్టిని, రాజ్యప్రాప్తిని యనుగ్రహించితిని. ఈ వరముల కానందించి గృహోన్ముఖవు కమ్ము. (నిష్క్రమించును.)

సావి :—ఆహా! ధర్మరాజెంతటి దయామయుఁడు ఈతఁడు లోకము భావించినంతటి కఠినహృదయుఁడు కాఁడు. జగజ్జనని కారుణ్యము నాపై నుండినచో నేను సఫలీకృతమనోరథురాలను కాకపోను.

మ. ననుఁ గాపాడఁగ శివుఁ జాలు ననుచున్ నాకేలి సాహసంబు రా
దనుచున్ మానసమందు నమ్మి సతతా ధ్యానించితిన్ దాన నీ
తనినే కోరితి, దాసురాలిఁ బయిఁ [illegible] భావంబుల
గని కారుణ్యంబును జూపవే జననినో కాత్యాయనీ! పార్వతీ!

(నిష్క్రమించును.)

[పర్వతప్రాంతమున శివుఁడు పాశహస్తుఁడై ప్రవేశించును]

యము :—ఆహా!

ఉ. ధైర్యము వీడకుండఁ గను తెంచి కృశించి కాటలంకుమా
యాయమున బోధలంను మదహస్తి పుగేంద్ర పరాపాకంటక
ప్రాయమునైన దుర్గమ ధరాస్థలులందున భీతిఁజెందదే!
ఈయమ శక్తిమాన్యత నెంచఁగ దేవదాసురాళికిన్?

కానిమ్ము. గగనకల్లోల గంభీర మేఘావరోధకరంబగు నీ శిఖరాగ్రము, నాదిత్యాంశు సమీరదగ్ధము మహోగ్రంబగు నీ యరణ్యము నభ్రంకష చుంబనోత్తుంగ తరంగ కల్లోల కల్లోలితంబగు నీ తరంగిణులు నాయానమునకు మార్గంబీయవు. ఇఁక చేయునదిలేక నామెయే తిరోగమించును. అంతట నేను లబ్ధవిజయుండ నగుదును. నారదుండు లబ్ధాపజయుండగును. ఇది నిక్కువము. (పర్వతము ప్రక్కకు బోవును.)

(సావిత్రి ప్రవేశించును)

సావి :—నాథా ! నన్నొంటరినిజేసి పోవుచుంటివా ? ఆగు మాగుము. ధర్మరాజ పాశబద్ధుండవై నీ ప్రియురాలితోఁ బలుకకుంటివా ? యమధర్మరాజా ! యమధర్మరాజా ! (దిక్కులు పరీక్షించి) ఓహో ! పరేతచక్రవర్తీ ! నిరుపమకీర్తీ ! సకలచరాచర సమవర్తీ ! నాయార్తిని దీర్పలేక మాయమైపోతివా ? అయ్యో ! ఇప్పుడేమి చేతును. ఈ ప్రదేశమంతయు నరణ్యపర్వత నదీమయంబై గాలిదూరుటకైన వీలులేనట్లుండెనే ఇది యెన్ని వైపరీత్యము. నా యకలంక పాతివ్రత్యదీక్షయు నిష్ఠాగరిష్ఠ ప్రతిష్ఠత కనిష్ఠతనందెనా ? లేక జగజ్జననికి నాపై యనుగ్రహంబు లోపించెనా ? లేకున్న నీ విశాల విశ్వమునం దడగిడ నశక్తనై యుందునా ? పరేతరాజును గానకుందునా ? ఇంక నే నెట్లు నాపతిని—నాగతిని చేరగల్గుదును ?—ఎందులకిట్లు నేను బేల పోవలయును ? ఈ కఠినశిలాతలంబున ఢీకొని నాతల భిన్నాభిన్నములను జేసి, యీ ఘాతకశరీరమును విడచి శాశ్వతాత్మతో యమహస్తపాశబద్ధుండైన నా జీవితేశ్వరుననుసరించెదనుగాక ! (శిరమును కొండకు ఢీకొట్టబోవును.)

యము :—(పర్వతముప్రక్కనుండి వచ్చి) సాధ్వీ ! తొందరపడవలదు. ఆత్మహత్యతగదు. నీ పట్టువిడచి వెనుకకుఁబొమ్ము. నీవీప్రాంతములను దాటలేవు. అదివైతరణీనది. దానిని మానవులు సశరీరముగ దాటఁజాలరు. కావున నామాటనమ్మి గృహమునకుఁ బొమ్ము.

సావి :—ధర్మరాజా ! నా భర్తకు నే నర్ధాంగిని. అట్టిచో నాభర్త ప్రాణములతో నా ప్రాణార్ధమును గూడ గొనిపోవుచుండి, నన్నిట్లు పొమ్మందువు ?

యము :—(నవ్వి) మానినీ! నీపతికి నీవు నర్ధాంగివికాని యర్ధాత్మవు కావు. అందుచే నాధ్యాత్మికముగ నీకు నీభర్తయాత్మకు సంబంధములేదు. కావున గుండె రాయిచేసికొనిపొమ్ము.

సావి :—సమవర్తీ! నాభౌతికవాదమునువినుము. నీవనినట్లుగ నేను నాభర్తకర్ధాంగినేకాని నీవాతనియాత్మను శరీరమునుండి వేరు చేయుటచే నాశరీరము నశించుచున్నది. ఆవిధముగ నాకు వాక్కుగల యర్ధశరీర మకారణముగ నసించుచున్నది. దానికి కారణము నీవే. నీయీ కార్యనిర్వాహణమందు న్యాయమెక్కడ నున్నది. నిరపరాధినగు నన్ను కష్టపెట్టుట నీకు ధర్మమా!

యము :—(తనలో) ఈమె తర్కశక్తి యనుపమానము. (ప్రకాశముగ) మానినీ! నీ యమోఘ వాదనాశక్తి కానందించితిని. నీభర్త ప్రాణములనువిడచి నీకు నచ్చిన వరమును గోరుకొనుము ప్రసాదించెదను.

సావి :—దయామూర్తీ! సమవర్తీ! పుత్రసంతాన హీనులై యున్న నాజననీజనకులకు పుత్రప్రాప్తి నొసంగుము.

యము :—రమణీమణీ! నీ పితృభక్తికమందానంద కందళిత హృదయాంతరంగుడనైతిని. నీతల్లిదండ్రులకు సుతశతమును ప్రసాదించితిని ఇంక సంతోషముగ నింటికిపొమ్ము.

(నిష్క్రమించును)

సావి :—ఆహా! పరేతరాజెంతటి దయార్ద్రహృదయుడు! తల్లీ! సావిత్రీ! ఇదియంతయు నీకృపాయత్తము పుత్రహీనులగు నా జననీ జనకులకు నీప్రసాదమువలన పుత్రశత మొనగూడెను. ఇంక నాకోరికమాత్రము తీరకుండునా? తల్లీ! శాంకరీ!

కం. నిను నమ్మిన వారలకిల
నరయనమ్మను వార్ష మొదవుననగా నిన్నే
వినయమ్ము నమ్మినను
కనవమ్మా! నీమువాలు కన్నులతోడన్.

నీకటాక్ష వీక్షణములు నాపై ప్రసరించిన నీవైతరణిని దాటుటొక లెక్కయగునా? వైవస్వత లోకమునకైన వెళ్ళగలను.

కం. పతియెందుండిన నందే
సతియుండునుగాని యిట్లు సతియుం బతియుం
వితతంబుగ విడిపోయెడి
గతినందుట నాకు తగునె గాకీమాతా!

(నమస్కరించి నిష్క్రమించును)

ఇది పంచమాంకము

# సావిత్రి

## షష్ఠాంకము

(యమలోక ప్రాంతము. ఇరువురు యమభటులును మల్లికయును ప్రవేశింతురు.)

మల్లి:—నాయనలారా! నన్నిందులకింకను యమలోకమునకుఁ దీసుకొని పోవుదురు?

యమ।భ:—నీ కింతకు పూర్వమె చెప్పితిమి. నీవీజన్మయందొనర్చిన యత్యాచారములకుఁ దగినశిక్ష ననుభవింప వలసియున్నది. తెలిసినదా?

మల్లి:—దయాపరులారా! నేనింకముందు నాభర్తయం దనురాగమును గల్గియుందుననియును, బతివ్రతాతిలకమగు సావిత్రివలె పతిపదసేవను జేయుదుననియును, నాభర్తను హింసింపనని యును మీకు ప్రమాణముచేసి చెప్పితినిగదా! నాకింక నేల నీ యమదండనము.

యమ।భ:—ఓసీ! పాపాత్మురాలా! నీవొనర్చిన పాపములకు క్షమార్పణములు, పశ్చాత్తాప ప్రకటనములు, ప్రతిజ్ఞలు చాలవు. చేసినపాపములకు కర్మ ననుభవించి తీరవలయును. నీ వెన్నివిధముల మొత్తుకొనినను ఫలితము శూన్యము. తొందరగా నడువుము.

మల్లి:—(దుఃఖించుచు) నాయనలారా! ఈ సారికి నాతప్పు క్షమింపుడు. మీ పాదములనుబట్టి ప్రార్థింతును.

యము :—మా పాదములనంటుటకు సిద్ధపడిన నీ హస్తములు భర్త పాదములమీద నెప్పుడైన పొరబాటున పడినవా? కాదు— తొందరగా నడువుము.

మల్లి :—(దుఃఖించును)

యమభ :—నీ టక్కులు మాదగ్గర చెల్లవు. (కొట్టుదురు.)

మల్లి :—బాబోయ్! బాబోయ్! (కొలదిదూరము నడచి, యెదుటఁ జూచి) దున్నపోతులంతలింతనున్న ఆ తేళ్ళేమిటి? అయ్యల్లో! నడచే కొండల్లాగున్న ఆ ఏనుగు లేమిటి?

యమభ :—జాగ్రత్తగా చూడుము. నీకే యర్థమగును.

మల్లి :—అమ్మో! ఆ తేళ్లు అక్కడనున్న వాళ్లని కుట్టేస్తున్నాయి. అంతంత ఏనుఁగులు మనుష్యుల్ని తొక్కేస్తున్నాయి. ఓరి ముండా దేముడోయ్! ఎంతెంతెంతమాయలు పెట్టేవురా!

యమభ :—ఈ ప్రక్కనుకూడ చూడుము.

మల్లి :—(చూచి) ఎఱ్ఱటుక్క స్తంభాలకు మనుష్యుల్ని కట్టి—అబ్బ చూడలేను. చూడలేను. (కళ్లుమూసుకొని క్రింద పడిపోవును)

యమభ :—నీవుకూడ నన్ని శిక్షల ననుభవింపవలసియున్నది. నడువుము.

మల్లి :—మహాప్రభో! శరణు! నేను రాలేను.

యమభ :—(ఆమె నీడ్చుకొని పోవుదురు.)

ఇది ప్రవేశకము.

(యమలోకప్రాంతము యముడు ప్రవేశించును)

యము :—ఔరా!

సీ. గాలి దూరుటకును వీలులేక నిలచు
నడవులు పూఁదోటలయ్యె నరయ

మకర మత్స్యతరంగ ప్రకట భయదమ
　　　　బహుళనీతతి కాలి బాటలయ్యె
సకల చరాచర చక్రంబుఁ గాల్చెడి
　　　　దావాగ్నికీలలు తాకవయ్యె
ఘోరదుర్వార కాకోలక్ష్వేళము క్రమ్మలా
　　　　దందశూకములు పూదండలయ్యె

ఆ. వె. మన్ను మిన్నుఁగప్పి మార్గంబునరికట్టు
　　శైలపంక్తులన్ని సమతలంబు
　　లయ్యెనింక కసగ త్రొయ్యాలి మహాత్మ్య
　　మద్భుతంబు ననుపమానమెందు!

చతుర్దశభువన నిబిడ సకలచరాచర ప్రకరమస్మదీయ దయాపరిరక్షితము. ఇంతకాలమునుండియు నెందఱో పుణ్యపురుషులను స్వయముగ నీలోకమునకుఁ దెచ్చితిని. కానియిప్పటివరకు భర్తృప్రాణకాంక్షా పరురాలై యద్భుత భయానక కష్ట పరంపరలనుగడచి యిందాకవరకు వచ్చి, విధి నిర్వహణాభిలాషాక్రాంత పాషాణ సదృశ్యమగు మదీయ మానసంబునిట్లు ద్రవీభూతముఁ జేసిన పతివ్రతామతల్లిని కానన్నైతిని. కాని స్వకార్యాచరణ మందనివార్యశక్తుండనగు నేను విజయము నందకపోను. కాని యీ సాధ్వీమతల్లిని చూచిన నాయందెందుకో యనుకంప మొదవుచున్నది.

(సావిత్రి ప్రవేశించును)

సావి:—జీవితేశ్వరా! నీవులేని నాకీ జీవితమేల?

యము:—బిడ్డా! ఇది యమలోకము. ఇందు పాపులెట్టి కష్టములు
　　　　పడుచుండిరో చూడుము!

సావి:—ధర్మరాజా! అవియన్నియు నాకెంతకుముందే గోచరించినవి. కాని వాటిని గాంచుటకే విచ్చుటకు గాలేను.

యము:—(స్వగతమున) ఓహో! ఈమె పతివ్రతాతిలకమగుటచే యమలోకయాతనల నాత్మశక్తిచే చూడఁగల్గినది. (ప్రకాశముగ,) బాలా! అట్లయిన నీవింటికిఁ బొమ్ము. ఇట్టి భయంకర ప్రదేశమున నొక్కక్షణమైన నిలువకుము. నీ వేగను నడువుము.

సావి:—ధర్మరాజా! ఇన్ని మహావిపత్తులను గడచి, మానవాలోకమునకు దుర్లభంబగు నీమూర్తిని, నీ లోకమును సందర్శించుటయంతయు రిక్తహస్తములతో వెనుదిరిగి పోవుటకే యనుకొంటివా?

యము:—బాలా! ఎందులకీ గోల? నీ భర్త యెంతటివాఁడైనను కాలము తీరినది కావున కర్మానుసారము సుఖదుఃఖంబు లందవలసియున్నది. అట్టిచో నీవిట్లు దురపిలుటవలన ప్రయోజనము లేదు. నీ యదృష్టమును నిందించుకొనుచు మగుడ గృహంబునకేగుము.

సావి:—స్వామీ! పురుషకారము లేకుండ యదృష్టమును నిందించుట న్యాయమగునా? సత్కర్మాచరణశీలియగు నాభర్త సౌశీల్యమును, నా యకలంక దీక్షాపరతంత్రతయు, నీవంటి సత్పురుష సందర్శనంబును, మునుల యమోఘాశీర్వచనంబులును నాపతిని బ్రతికింపకున్న స్మృతిపురాణేతిహాసములందు చెప్పంబడిన వచనంబులు దబ్బర కాకపోవునా? నేను సలక్షణయుక్తనగు పతివ్రతను. ఇట్టి నాకు ధర్మమూర్తివగు నీవు పతిభిక్షనిడకున్న ధర్మము నశించినదన్నమాట! సూర్యచంద్రాదులు గతులను దప్పుదురనుట స్పష్టమగునన్నమాట! ఇన్ని

మాటలేల విధివిహితాచరణంబునకు సత్ఫలితములేని నాడు నీవును నీ లోకమును, సకల వేదార్థసిద్ధాంతములును లేవన్న మాట! ఇది సత్యమేనా? నా మొఱాలకింపవా?

యము:—(స్వగతముగ) ఆహా! ఏమి యీ మె పాతివ్రత్య సుజనిత దివ్య తేజము. కానిమ్ము. నేను నాపట్టు వదలఁబోను. (ప్రకాశముగ.) రాకుమారీ! నీవేమనినను నేను నీ భర్త ప్రాణముల నీయను. ఇట్టి దుర్ఘటకార్యమింతకు మున్నెన్నడును సంభవింపలేదు. కాని నీవింత శ్రమపడి యింతవఱకు వచ్చినందుకు నీ భర్తప్రాణములను విడచి దేనినైనఁ గోరుకొనుము. ఇచ్చెదను.

సావి:—(ఆలోచించి) ధర్మరాజా! నీ వనినట్లుగ వరము నీయ సంసిద్ధుఁడవై యుంటివా?

యము:—బాలా! సందేహమేల? భర్త ప్రాణము విడచి దేనినైనఁ గోరుము.

సావి:—అటులైన నాకు వంశోద్ధారకులగు కొడుకు పుత్రులను ప్రసాదింపుము.

యము:—(స్వగతముగ) ఓహో! ఈమె యెంతటి ప్రతిభాశాలిని! అశేషప్రజ్ఞాధురీణయగు నీమె సాహసమే కాక యమునాజ్ఞతియుఁ బ్రశంసనీయమే కదా! (ప్రకాశముగ) సాధ్వీ! ఒక్క పుత్రు నేమి నూర్గురుపుత్రుల నొసంగితిని. ఇంక నీవు నిర్వ్యాపారముగ నింటికిఁ బొమ్ము. నే వెడలెదను (వెళ్లుచుండును)

సావి:—సమవర్తీ!

యము:—బిడ్డా! మరల పిలచితి వేమమ్మా!

సావి:—నీ వొసంగిన వరసిద్ధికొఱకు——

యము :—నిన్నంతేహముగ నా వరము సిద్ధించును.

సావి :— అది యసంభవము.

యము :—ఏమీ ! నా వరసిద్ధియే యసంభవమా ?

సావి :—నన్ను సాధ్వీమతల్లియని, పతివ్రతాతిలకమని ప్రస్తుతించిన యమోఘవచనుండవు నీవేకదా ! అట్టి నేనెట్లు భర్తలేకుండ నూర్గురు పుత్రులకు తల్లినగుట సంభవించునో తెల్పుము.

యము :—(స్వగతమున) అహా ! నన్ను జయించినదే !

సావి :—స్వామీ ! మాట్లాడవేమి ? నాభర్తను నాకొసంగుము. నా ప్రార్థనమునంగీకరింపుము అట్లు నిగుతరుఁడవైతివేని ! బహులు చెప్పవా ? (క్రోధముతో) పతివ్రతనగు నేను సీప్రజ్ఞానిర్వహణకు పూర్వసాంప్రదాయమునకు నశించిపోవలసినదేనా ? నీవేల నాప్రార్థన మంగీకరింతువు ? తల్లీ ! జగజ్జననీ ! నీవైన నామొఱాలింపుము. దీనురాలిని కాపాడుము. (ధ్యానించుచుండును.

యము :—(స్వగతమున) ప్రమాదము వాటిల్లినదే ! క్రోధముచే దుర్నిరీక్ష తేజోవిరాజితయగు నీపతివ్రతాతిలక మేమైన శపింపదు గదా !

[సావిత్రిదేవి ప్రత్యక్షమగును]

సావి :—అహా ! సర్వలోకమాతా !

చం. అభయము లోకమాత ! అభయంబు నితాంతసుశక్తిధారిణీ!
అభయము భవ్యరూపి ! అభయంబసురాధమవర్గనాశనీ !
అభయము రుద్రరాణి ! అభయంబు దివాకరచంద్రభూషణీ !
అభయము శైలపుత్రి ! అభయం బభయం బభయంబు శాంకరీ

(నమస్కరించి కనులు మూయును)

యము :—మాతా ! నీదివ్య దర్శనమున ధన్యుండనైతిని. కర్తవ్య ముపదేశింపుము.

సావిత్రీదేవి :—వత్సా ! నీకర్మనిర్వాహణ మకలంకము. ఇప్పట్టున సంశయింపక నాభక్తురాలగు నీమె యభీష్టమును నెరవేర్పుము. స్వధర్మ నిర్వాహణానురక్తులగు వ్యక్తులు కులవయో లింగభేదముల ప్రసక్తిలేక వాంఛితార్థము నంద గలరు. బిడ్డా ! సావిత్రి ! నీకోరిక నెరవేరగలదు. సంతోషముగనుండుము.

యము :—అమ్మా ! నీయాజ్ఞను నిర్వర్తింతును.

సావి :—మాతా ! కళ్యాణీ ! కృతజ్ఞురాలను.

[ సావిత్రీదేవి యంతర్హిత యగును. ]

యము :—(స్వగతమున) ఆహా ! స్త్రీజన్మ మెంత పవిత్రమైనది. యజ్ఞకర్మాచరణంబు లేకున్నను, వేదాధ్యయనంబు లేకున్నను పతిభక్తి మాత్రమున స్త్రీలు వాంఛితార్థముల నందఁగలరు కదా ! (ప్రకాశముగ) కుమారీ ! సావిత్రీ ! నీ కోరిక లీడేర గలవు. నీ భర్త ప్రాణములను వదలితిని. శతవర్షంబులు నీ పతి ధర్మక్రమముగ రాజ్యమేలును. నీవు తొందరగా నీ భర్తను కలియుటకు పద్మకవిమానమును బంపెదను. దాని నధిరోహించి నీవు వేగముగా నీ భర్తను కలసికొమ్ము. (దీవించును)

సావి :—మహాప్రసాదము ధర్మరాజా! నీదయకెంతయు కృతజ్ఞురాలను.

(విమానము వచ్చును. సావిత్రి భటసాహాయ్యమున దాని దగ్గఱకు వెళ్ళి యధిష్ఠించును. యముడు నిష్క్రమించును.)

ఇది షష్ఠాంకము.

# సావిత్రి

## సప్తమాంకము

(శైబ్యద్యుమత్సేనులు, శారద్వత పీరవ్రతులు ప్రవేశింతురు.)

ద్యుమ :—మునిపుత్రులారా! మా మిత్రుండగు సత్యవంతు డెక్కడను గనుపింపలేదుగదా! అయ్యో! కుసుమకోమలియగు సావిత్రి జాడయును లేదయ్యెనే? ఏనాఁడో పోయిన యీకండ్లేల మాకు తిరిగివచ్చెను. శ్రీహరీ! కన్నులేని లోపమును దీర్చిన కొడుకును కోడలును గనుపింపకుండఁ జేసి యింక వేటిని చూచుటకీ కండ్లనొసంగితివి! సర్వమును జాలించుకొని కాటికి కాళ్లు చాచుకొనియున్న వృద్ధులందులకీ సౌఖ్యములు?

శైబి :—కుమారీ! సావిత్రీ! ఎక్కడనుంటివో కదా! కుమారా! మమ్ముల్లు విడచి యెక్కడకు వెళ్లితివి నాయనా?

(శారద్వత పీరవ్రతులు వెదకుచుండగా సత్యవంతుని శరీరము కనుపించును.)

శార :—రాజదంపతులారా! మన సత్యవంతుఁడిదుగో!

శైబి :—
ద్యుమ :— } ఎక్కడ? మాతండ్రి యెక్కడ

ద్యుమ :—సావిత్రిని వెదకుడు!

శైబి :—అయ్యో! నాబిడ్డా! నీ కెప్పుడు నింత నిద్రపోవు టెరుగ
గవే! అయ్యో! దైవమా! శరీరమిట్లు బిగిసియున్న దేమి?

ద్యుమ :—అహా! కుమారా! సుగుణ రత్నాకరా! మమ్ము వదలి
పోతివా? (దుఃఖించును.)

వీర :—ఆర్యులారా! విచారింపకుడు. సత్యవంతుడు కదలుచున్నట్లుం
డెను. చూడుడు!

సత్య :—(కదలును.)

ద్యుమ :— } అంత యదృష్టమా! ఏడీ మాచంద్రుడు కదలు
శైబి :— } చున్నాడా? ఔను. (విసరుచుందురు.)

శైబి :—బాబూ! సావిత్రిజాడను గూడ వెదకుడు.

(నారద మాళవ్యశ్వపతులు ప్రవేశింతురు.)

ద్యుమ :— } మునిచంద్రమా! నమస్కారములు. ఆర్యులారా!
శైబి :— } దయచేయుడు.

ద్యుమ :—మౌనీంద్రా! సావిత్రిజాడలు—

నార :—రాజా! భయమొందకుము. సత్యవంతుని సుఖముగ లేవ
నిమ్ము. ఆమెయు మాటలలోనే విమానమువిూదనుండి దిగినది.
అదిగో చూడుడు.

(సావిత్రి ప్రవేశించును.)

సావి :—(భర్తకాళ్లకు నమస్కరించి) మునిచంద్రమా నమస్కార
ములు! అత్తమామలారా! తల్లిదండ్రులారా ప్రణామములు.

ద్యుమ :—మునిచంద్రా! ఈమెయాకృతి దివ్యాంగనవలె నున్న
దేమి? ఇయ్యపురూప భూషణములేమి?

నార :—రాజా! అదియంతయు నామె పాతివ్రత్యప్రభావము.

సత్య :—(కన్నులు తెరచి) ప్రాణేశ్వరీ!

సావి :—నాథా! మీ దగ్గఱనే యుంటిని.

సత్య :—దేవీ! నన్నెవ్వరో మహాపురుషుఁ డాకాశమార్గమున తీసుకొని వెళ్లుచున్నట్లును నీవాతని వెంబడించి, యాతనివలన నీవు నా జననీ జనకులకు రాజ్య దృష్టులను, నీ జననీజనకులకు పుత్రశతమును, మనకు సంతతిశతమును వరములుగాఁ బొందినట్లును కలగంటిని.

నారద :—సత్యవంతా! అది కలయనుకొంటివా? అది యంతయు వాస్తవమే. గతించిన నిన్ను నీ సతి బ్రతికించి, యముని వలన వరలాభంబు నందెను. ఇదియంతయు నామె పాతివ్రత్య ప్రభావమే ఆమె పాతివ్రత్యము సకలజగన్నుతము.

అందఱు :—ఆహా! ఎంతటి యుదాత్తచరిత! ఈమె దర్శనమున మన మందఱమును ధన్యుల మైతిమి.

[ మంత్రియంతయును ప్రవేశించును. ]

మంత్రి :—ద్యుమత్సేన మహారాజా! జయము! జయము!

ద్యుమ :—అమాత్యశేఖరా! మంత్రివరా! ఎంతకాలమునకు నిన్ను చూచితిమి! నీవు సేమమే! మన ప్రజలు సుఖులై యుండిరా! నీ రాకకు కారణమేమి?

మంత్రి :—మహారాజా! తమను యాశ్రమమున మేమందఱము సేమముగా నుంటిమి. ఉగ్రసేనుని నిరంకుశపాలనమును సహింపలేక ప్రజలు తనకు బాటొనర్చి, యాతనిని దేశమునందుంచి, తమరాక కెదురు చూచుచుండిరి. రథములు సిద్ధముగనున్నవి. సకుటుంబముగ విచ్చేయ ప్రార్థన!

ద్యుమ :—అట్లే చేయుదుము. సాధ్వీమతల్లీ! సావిత్రీ! ఇదియంతయు నీ యనుపమాన ప్రభావమేకదా!

శైబి :—కుమారీ! నీ మూలమున మా బిడ్డ దీర్ఘాయుం డగుటయేగాక నందఱకు శుభంబు లొదవెను.

అశ్వ :—
మాళ :— (సావిత్రిని కౌఁగలించుకొని) అమ్మా! నీ మూలమున పుట్టినిల్లును మెట్టినిల్లును పవిత్రములయ్యెను.

సావి :—నారదమహామునీంద్రా! ఇది యంతయు నీ మంత్రబోధనమువలన సంభవించినదే. నేను నీ కెంతయు కృతజ్ఞురాలను.

నార :—మానినీ! అట్లనవలదు.

గీ. వినుత పతివ్రతాధర్మంపు ఘనతచేత
పతిని బ్రతికింపఁజాలనే పడఁతి మున్ను
యీమె శక్తి మించిన యద్భుతంబు
లేదు యుగయుగంబులలోన వెదకి చూడ!

అమ్మా! కృతవ్రతవగు పతివ్రతవు నీవు. నీ యభీష్ట మెద్దియో తెలుపుము. దానిం దీర్తుము.

సావి :—మునిచంద్రా! సతతము నేను నా పతిపాదసాన్నిధ్యమున నుండుటకన్న, దయాంతరంగయగు సావిత్రీదేవి పూజసేయుటకన్న, పుణ్యమూర్తులగు మీవంటివారి దివ్యదర్శనమునకన్న, గోరుటకేమున్నది. అయినను లోకహితార్థ మిట్లగుఁగాక!

భరతవాక్యము.

చం. కలుగునుగాక కాంతలకు కాంక్షలు తీరఁగ భర్తృసేవలన్
వెలయునుగాక హాస్యకళ విస్తృతిఁ బ్రౌఢపతాకఫల్
సులలిత కావ్యపాళియయి సుందరనీతిక నాటకంబులై
చెలగునుగాక మంగళవిశేషప్రదంబయి భారతంబిలన్!

గద్యము.

ఇది శ్రీవాణీకటాక్ష లబ్ధసాహిత్య, సూరిజనవిధేయ మారెళ్ళ నాగేశ్వర నామధేయ విరచిత సతీసావిత్రీ నాటకమున సప్తమాంకము సంపూర్ణము.

గౌతమీ ప్రెస్, రాజమండ్రి, (22-5-1950) 1000.